



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 10 డిసెంబర్ 2025

పేజీలు - 08


డిసెంబర్ చివరినాటికి జిల్లాలో..

# స్మార్ట్ కిచెన్ షెడ్స్ పూర్తి కావాలి

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలైన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులను డిసెంబర్ చివరి నాటికి పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో యూనిక్ గా ఏర్పాటు కానున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ భవన నిర్మాణాల పురోగతిపై.. జేసీ అదితి సింగ్ తోకలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా స్మార్ట్ కిచెన్ల ఏర్పాటు చేపట్టామని, ఇప్పటికే జిల్లాలో పలుచోట్ల స్మార్ట్ కిచెన్ లద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని.. మరింత శుచిగా, రుచికరంగా, తాజాగా విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ కిచెన్లు రాష్ట్రానికి ఆదర్శంగా ఉన్నాయని, ఇదే స్ఫూర్తితోనే జిల్లాలో నూతనంగా 33 స్మార్ట్ కిచెన్ షెడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటికే ఆయా మండలాల్లో స్మార్ట్ కిచెన్ల నిర్మాణ పనులు ప్రారంభం అయి వివిధ దశల్లో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఇందులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. స్మార్ట్ కిచెన్ లో ఏర్పాటు చేసే.. పరికరాల కోసం టెండర్, కొనుగోలు, ఆయా పాఠశాలలకు ఫుడ్ ట్రాన్స్ పోర్టేషన్ కు అవసరమైన వాహనాలు మొదలైన అంశాలపై సమీక్షించారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా అందిస్తున్న డొక్కా సీతమ్మ

మున్సిపాలిటీలో మొండి బకాయిదారులపై

# చర్యలు తప్పవు..!

## మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి




**బద్వేల్, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీలో పరిధిలోని మొండి పన్నుబకాయిదారులపై చర్యలు తప్పవని మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో దాదాపుగా 100 మంది బకాయి పన్నులు ఉన్నాయని పన్నులు చెల్లించడంలో యజమానిదారులు అలసత్వం వహిస్తూ పన్ను ఎగవేత దారులను గుర్తించి త్వరలో వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా మున్సిపాలిటీకి రావలసిన పన్నుల బకాయిలలోటాప్ 100 మొండి బకాయిదారుల జాబితాను మున్సిపాలిటీ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో, కూడళ్ళలో త్వరలో ప్రదర్శన చేస్తామన్నారు. యజమానులు అందుబాటులో లేకపోతే ..మిగతా 2పేజీలో

ఇండియా జట్టులో..

# తేజేంద్రకీ స్థానం

## తన లక్ష్యం నెరవేరిందని ఆనందం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న రాచవీటి తేజేంద్ర, ఇండియా జట్టులో స్థానం పొందారని గోల్ షాట్ బాల్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్ర, కార్యదర్శి మనోహర్ రెడ్డి వెల్లడించారు. గత నవంబర్, పంజాబ్‌లో ఇండియా జట్టు ఎంపికలకు హాజరై ప్రతిభ కనబరచి స్థానం సంపాదించారు. ఈనెల 5 నుంచి 13 వరకు ప్రాక్టీస్ క్యాంప్‌లో పాల్గొని, 16 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న సౌత్ ఏసియన్ అంతర్జాతీయ చాంపియన్షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీలు నేపాల్ దేశ రాజధాని ..మిగతా 2పేజీలో




ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక

# దృష్టి సాధించాలి

- రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించాలి
- మహిళా భద్రత పై విస్తృతంగా అవగాహన కల్పించాలి.
- పులివెందుల సబ్-డివిజన్ నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి దిశా నిర్దేశం

2లో

**కడప క్రైమ్ మేజర్ న్యూస్:** కడప జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఫ్యాక్షన్ ప్రభావిత, రాజకీయంగా సున్నితమైన గ్రామాలపై ప్రత్యేక

జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి ప్రారంభిన

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలోని క్రీడా మైదానంలో అండర్-17 రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆమె, వారిలో స్ఫూర్తిని నింపుతూ మాట్లాడారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎదిగిన క్రీడాకారులను ఆమె అభినందించారు. క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా, ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు ..మిగతా 2పేజీలో

ద్విచక్ర వాహనాలు దొంగలిస్తున్న

# ఇరువురు అరెస్టు

- పరారీలో మరో వ్యక్తి.. నిందితుల్లో బాలుడు
- 18 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ద్విచక్ర వాహనాలను దొంగలిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ నచికత్ విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ..మిగతా 2పేజీలో

దువ్వూరులో అమ్మవారిని దర్శించుకున్న

# హంపి పీఠాధిపతి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంను హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళవారము హంపి పీఠాధిపతికి ఆర్యవైశ్య కమిటీ చైర్మన్ సుబ్బారావు, ఆలయ పురోహితులు లక్ష్మీనరసింహమూర్తి పీఠాధిపతిని మంగళ వాయిద్యాలు తాళ మేళాలతో స్వాగతం పలికారు. పీఠాధిపతి అమ్మవారిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

## జడ్పీటీసీ మా రెడ్డి లతా రెడ్డి ప్రారంభించిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలు

(మొదటి పేజీ తరువాయి)



తన వంతు సహకారంగా రూ. 10,000 నగదు బహుమతిని మొదటి బహుమతిగా ప్రకటించారు. రెండో బహుమతిగా రిటైర్డ్ పిఈటీ విజయ ప్రసాద్ రెడ్డి రూ.5,000 వేలు, హాకీ అసోసియేషన్ మూడో బహుమతిగా రూ. 3000 వేలు, బెస్ట్ ప్లేయర్స్‌కి రూ.6000వేలు మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ప్రకటించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారు లకు మారెడ్డి లతారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కఫైడ్ డైరెక్టర్ శశిభూషన్ రెడ్డి పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, ఎంఈఓ -2 రామానాయుడు, పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్, టీడీపీ నాయకుడు ఓబుల్ రెడ్డి, బిజెపి నాయకుడు భాను ప్రకాష్, అధికారులు, హాకీ అసోసియేషన్ సభ్యులు శ్రీకాంత్ శేఖర్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో మొండి బకాయిదారులపై చర్యలు తప్పవు



అద్దెదారులకు నోటీసులు అందజేస్తామన్నారు. పలుమార్లు వారికి పన్నులు చెల్లించమని చెప్పిన వారు అలసత్వం వహించడం సరైనది కాదని ఆయన అన్నారు. పన్నులు చెల్లించడం ద్వారా పట్టణంలో రోడ్లు, శానిటేషన్, వీధి దీపాలు వంటి సేవలు మెరుగుదలకు తోడ్పాటు సహాయపడిన వారు అవుతారన్నారు.ఏళ్ల తరబడి బకాయిలు ఉన్న పన్ను ఎగవేతదారులు తక్షణమే పన్నులు చెల్లించక పోతేవ్యాపార సముదాయాలు సీజ్ చేయడంతో పాటు వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పన్నులు చెల్లించడంలో స్పందించకపోతే తొలుత డిస్ట్రెస్ వారెంట్లు ఇస్తామని అనంతరం జప్తు ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. పన్నుల వసూళ్లకు సిబ్బంది తో 23 టీమ్ లు ఏర్పాటు చేయడం జరిగింది. సిబ్బంది అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని సిబ్బందికి తెలిపారు. సత్వరమే పన్నులు చెల్లించండి - పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించండి అని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## మురికి నీటిని రోడ్ల మీదికి రానివ్వకుండా ఇంకుడు గుంతలు తీసుకోండి



**కాశినాయన, మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలంలోని బాలాయపల్లె గ్రామంలో మురికి నీటిని రోడ్ల మీదికి రానివ్వకుండా ఇంకుడు గుంతలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీ ఎం. అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన బాలాయపల్లి గ్రామంలో పురవీధుల గుండా తిరిగి, రోడ్ల మీదికి నీరు వదులుతున్న వారితో మాట్లాడుతూ, ప్రస్తుతమున్న చలికాలంలో సీజన్ వ్యాధులు రాకుండా నివారించాలంటే నీటి కాలుష్యము నుండి మనము బయటపడాలన్నారు. నీటిని వృధా చేయకుండా వీధుల వెంట రోడ్ల మీదికి నీటిని వదలకుండా ఇంకుడు గుంతలు తొవ్వుకొని మీ ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి ఒక్క ఇంకుడు గుంతకు 6000 ఇస్తారని ఆయన తెలిపారు. కన ఇందాక చేసింద కనుక గ్రామంలో ప్రతి ఒక్క ఒక ఇంటి నుండి ఇంకుడు గుంత తీసుకోవాలని ఆయన అన్నారు. మన ద్వారా ఇతరులు ఇబ్బంది పడే పని చేయకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఈశ్వర్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ పెట్రోల్ బంక్ ఏర్పాటు స్వలాభానికి, సిరిపురి కాంప్లెక్స్‌లో రూములు అనుయాయులకు

### కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ పెట్రోల్ బంక్ ఏర్పాటు వైసీపీ నాయకుల స్వలాభం కోసం, సిరిపురి కాంప్లెక్స్ లో రూములు బంగారు రెడ్డి అనుయాయులకు కేటాయించారని 5వ వార్డు కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ పెట్రోల్ బంక్ స్వలాభం కోసం ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. అదేవిధంగా సిరిపురి కాంప్లెక్స్‌లో రూములు బంగారు ముని రెడ్డి అనుయాయులకు అధిక శాతం కేటాయించారన్నారు. ఇటీవల వైస్ చైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి ప్రమాణాలు చేయాలని పదేపదే చెబుతున్నారని ఆయన నందం సుబ్బయ్య హత్య విషయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను ఓడించి ప్రొద్దుటూరు ప్రజలు వీరికి మరోసారి బుద్ధి చెప్పాలని సూచించారు. అనంతరం పట్టణ టిడిపి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ప్రొద్దుటూరు 3 టౌన్ పోలీసు స్టేషను ప్రక్కన మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారని, ప్రస్తుతం అక్కడ పని చేసే ఓ ఉద్యోగి బదిలీపై వెళ్తూ తెలిపిన వివరాల ప్రకారం దాదాపు 1 కోటి 30 లక్షల రూపాయల మొత్తం మున్సిపల్ ఖజానాకు చేరలేదని, ఈ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే సమయంలో ఎమ్మెల్యే గా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వుండేవారని, మున్సిపల్ పాలకవర్గం మొత్తం అప్పుడూ, ఇప్పుడు వైసీపీ దే అని, ఈ తరుణంలో ఈ మొత్తం ఎవరికి చేరిందో తెలిపాలన్నారు. ఇటీవల ఎగ్జిబిషన్ గుత్తేదారు వర్షాల కారణంగా నష్టపోయి ఎగ్జిబిషన్ వేలం మొత్తం చెల్లించేందుకు సమయం కోరితే రిలే దీక్షలు చేసిన వైసీపీ నాయకులు ప్రస్తుతం ఏమి సమాధానం చెబుతారన్నారు. పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నల్ల బోతుల నాగరాజు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సీజన్‌కు ఒక దేవుడిని పూజిస్తారని, ఆయన చేసే ప్రమాణాలకు దేవుళ్లు సైతం భయాందోళనలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. 10వ వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి అవినీతి చిట్టా కూడా తమ వద్ద వుందని తెలిపారు. సుబ్బిరెడ్డి కొట్టాల రామాలయం చందాల ద్వారా వచ్చిన మొత్తంతో గరిశపాటి వడ్డీ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి ఇరువురికి శివాలయం రూము ల వేలం పాట విషయంలో గతంలో డబ్బు అందినట్లు మాజీ శివాలయం చైర్మన్ ద్వారా ఇటీవలే తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా జట్టులో తేజేంద్రకీ స్థానం

(మొదటి పేజీ తరువాయి)

ఖాట్మండులో జరగనున్నట్లు తెలిపారు. తేజేంద్ర చిన్న వయసులోనే తన క్రీడా ప్రస్థానం మొదలైందని, 2009 నుండి 2025 వరకు కబడ్డీ, హ్యాండ్‌బాల్, తైక్వాండో, షూటింగ్ బాల్ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించారన్నారు. మొట్టమొదటి సారి ఇండియా జట్టులో స్థానం సాధించడంపై క్రీడాకారుని జీవిత కలలో ఇండియా జట్టులో ఆడడం తన ఆశయం నెరవేర బోతుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. తేజేంద్ర ఎంపిక పట్ల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు. అలాగే హర్షం వ్యక్తం చేశారు. తేజేంద్ర తండ్రి ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి రాజేశ్వరమ్మ గత నెల నవంబర్ లో స్వర్గస్తులైనారు.

## ద్విచక్ర వాహనాలు దొంగలిస్తున్న ఇరువురు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)



విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలను వెల్లడించారు. సయ్యద్ గౌస్ బాషా(27) ఎలక్ట్రిషన్ ,రవీంద్ర నగర్, షేక్ మహబూబ్ బాషా (20) కార్మికుడు, రవీందర్ నగర్. వేల్పుల నరేంద్ర(27) స్కూటర్ మెకానిక్, రవీందర్ నగర్. వీరందరూ జల్సాలకు అలవాటు పడి బైక్ ల దొంగతనాలకు పాలపడుతున్నారని చెప్పారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనేక మోటార్ సైకిల్ దొంగతనాలపై ఫిర్యాదులు రావడంతో వీటి ఆధారంగా కేసులు నమోదు చేసి సీఐ చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో ఎస్సై ప్రదీప్ కుమార్ పోలీసులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గత 20 రోజులుగా పట్టణంలో నిఘా ఏర్పాటు చేసి అనుమానాస్పతమైన ద్విచక్ర వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సి సి ఫుటేజ్ ల ద్వారా ముద్దాయిలను గుర్తించామని తెలిపారు. మంగళవారం సీఐ తన సిబ్బందితో కలిసి మోచంపేటలోని సర్కిల్ వద్ద ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరి వద్ద నుండి వివిధ రకాల పది లక్షల రూపాయల విలువచేసే 18 ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. వీరిలో ప్రధాన నేరస్థుడు వేల్పుల నరేంద్ర పరార్ లో ఉన్నారని త్వరలో పట్టుకుంటామని అన్నారు. బాలుడిని జువైనల్ హోమ్ కు తరలిస్తున్నట్టు పేర్కొన్నారు.

**అభినందించిన జిల్లా ఎస్పీ**

ఈ కేసును చేదించి ముద్దాయిలను పట్టుకోవడంలో కీలకపాత్ర వహించిన వన్ టౌన్ సీఐ చిన్న పెద్దయ్య, ఎస్సై లు అమర్నాథ్ రెడ్డి, ప్రదీప్ కుమార్, సిబ్బందిని ప్రత్యేకంగా ఎస్పీ అభినందించారు.

## ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

దృష్టి సారించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, గతంలో ఎన్నికల నేరాలకు పాల్పడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీస్ అధికారులను హెచ్చరించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పులివెందుల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా భద్రతపై గ్రామాలు, కాలనీలు, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. స్కూళ్ళ, కాలేజీలలో సోషల్ మీడియా వల్ల కలిగే మహిళలు, బాలికల వేధింపులపై అవగాహన కల్పించాలన్నారు. మహిళా భద్రత పై గ్రామాలు, కాలనీలలో, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జి.ఎం.ఎస్.కెల భాగస్వామ్యంతో గ్రామాలలో మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అలాగే గస్తీ ని పెంచాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎస్.పి పోలీస్ అధికారులకు తెలిపారు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వాస్తవాలను నిర్ధారించుకుని నిర్ణీత వ్యవధిలోగా చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గ్యాంబ్లింగ్, మట్కా, క్రికెట్ బెట్టింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి గస్తీని పెంచడంతో పాటు గ్రామ సభలు, పల్లె నిద్ర, గ్రామాల సందర్శన తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. భూ వివాదాలు, ఆర్థిక పరమైన అంశాల వలన క్రిమినల్ కేసులు నమోదైన ఎడల వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల మరియు లీగల్ ప్రొసీజర్ మేరకు కేసు విచారణ త్వరితగతిన నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.ఏ.పి పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ మేరకు షాపులు, లాడ్జిలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్మెంట్లు తదితర జన సమ్మర్థమైన ప్రదేశాల్లో తప్పనిసరిగా సి.సి కెమెరాలు అమర్చుకుని, వాటి పనితీరుపై శ్రద్ధ వహించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు సమావేశంలో పులివెందుల డిఎస్పీ మురళి నాయక్, సబ్ డివిజన్ లోని సి.ఐ లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిచెన్ షెడ్స్ పూర్తి కావాలి

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్న భోజన పథకంను పాఠశాలల్లో వంద శాతం మంది విద్యార్థులు తింటున్నారా! లేదా అందులో నాణ్యత విషయమై వారి తల్లితండ్రుల నుండి ర్యాండంగా అభిప్రాయాలను కూడా సేకరించాలన్నారు. మండల గ్రామీణ స్థాయిలో మదర్స్ కమిటీలను కూడా ఏరపాటు చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా స్మార్ట్ ఫార్మింగ్ ఏర్పాటుకు ఆయా మండలాల్లో సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. కూరగాయల తోటల పెంపకం, కొనుగోలు సంబంధిత అంశాలపై ఏపి సీఎన్ఎఫ్, డీఆర్డీఏ అధికారులు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ హజరతయ్య, డిఇఓ శంషుద్దిన్, స్మార్ట్ కిచెన్ల పర్యవేక్షకులు జోయల్ విజయకుమార్, డీఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, పీఆర్ ఎస్ఈ మద్దన్న, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, సమగ్ర శిక్ష ఏపిసి ప్రేమంత్ కుమార్, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ రమణ, డీపీవో చంద్రా నాయక్, డిహెచ్ ఓ సతీష్ కుమార్, డీసీఓ వెంకట సుబ్బయ్య, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, యాంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ సిగ్నల్ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి చొరవ పట్ల హర్షం




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** తమ ప్రాంతంలో ఫోన్ సిగ్నల్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకుడు బుక్కే రమేష్ నాయక్ కోరారు. మంగళవారం విజయవాడలోని భారత్ సంచార్ నిగమ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.శేషాచలంని కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలోని బక్కన్నగారి పల్లి గ్రామంలో ఫోన్ సిగ్నల్ సమస్యతో గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆ ప్రాంతంలో సెల్ టవర్ ఏర్పాటు చేయాలని విన్న వించారు. దీంతో స్పందించిన ఆయన మారుమూల ప్రాంతాల్లో మెరుగైన సేవలు అందిం చేందుకు కృషి చేస్తామని, టవర్ ఏర్పాటుకు చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తమ గ్రామానికి టవర్ ఏర్పాటుపై చొరవ చూపడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి, కృతజ్ఞతలు తెలియజేశారు.

## శివరామ కృష్ణయ్య చనిపోవడం బాధాకరం

### పిడి రాజ్యలక్ష్మి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండల సమాఖ్యలో సీసీగా పని చేస్తున్న శివరామ కృషయ్య అకస్మాత్తుగా చనిపోవడం బాధాకరం అని ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రాజెక్ట్ నుండి అన్ని విధాలుగా ఆదుకుంటామని పిడి భరోసా ఇచ్చినట్లు ఆయన సతీమణి తెలిపారు. ప్రాజెక్టు నుండి దహన సంస్కారాల నిమిత్తము ఆయన భార్య గురుదేవికి రూ.25000 నగదును పీడీ రాజలక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ధనుంజయ, ఏపిఎం వీరాంజనేయులు, సీసీలు, విఏఓలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతికి అంతమెప్పుడు

### మురళీమోహన్ రాజు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దేశాన్ని పట్టి పీడిస్తున్న పెద్ద సమస్య అవినీతి, దీనికి అంతమెప్పుడని పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్ రాజు పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రొద్దుటూరు రామేశ్వరం లోని ఎస్.పి.సి.ఎన్.మున్సిపల్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వకృత్వ పోటీలు నిర్వహించి, పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా మురళీమోహన్ రాజు మాట్లాడుతూ అవినీతి ప్రపంచ దేశాలన్నింటినీ ప్రభావితం చేస్తున్న ఒక సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్య. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థల్ని బలహీనపరుస్తుందని వివరించారు. ప్రధ్యానోపాధ్యాయులు సత్య బాబు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ, చట్టాల అమలు, పాలనా రంగంలో నిర్ణయాలను ప్రభావితం చేసి, ప్రజాస్వామ్య సంస్థల పునాదుల్ని ఈ అవినీతి బలహీన పరుస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత రెడ్డి సంఘము జిల్లా కార్యదర్శిగా భూమిరెడ్డిపల్లె వెంకట శివారెడ్డి

### దువ్వూరు మండల రెడ్డి యువజనవిభాగం అధ్యక్షులుగా ప్రదీప్ కుమార్ రెడ్డి
### ఏబిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** అఖిల భారత రెడ్డి సంఘము వైయస్సార్ జిల్లా కార్యదర్శిగా భూమిరెడ్డి పల్లె వెంకట శివారెడ్డి, దువ్వూరు మండల యువజన విభాగం అధ్యక్షులుగా జక్కు ప్రదీప్ కుమార్ రెడ్డి లను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలా రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ జిల్లాలో పదవులు నియామకం జరిగినట్లు తెలిపారు. అందులో భాగంగా దువ్వూరు మండలం చల్లబసాయపల్లె గ్రామానికి చెందిన వెంకట శివారెడ్డిని జిల్లా కార్యదర్శిగా, మాచనపల్లె గ్రామానికి చెందిన ప్రదీప్ కుమార్ రెడ్డి ని మండల యువజన విభాగం అధ్యక్షులుగా ప్రకటించినట్లు తెలిపారు. వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము. రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము అని తెలిపారు.


## అఖిల భారత రెడ్డి సంఘం జిల్లా రైతు విభాగం అధ్యక్షులుగా సి. సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శిగా ఎల్.శివ శంకర్ రెడ్డి

### ఏబిఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి
### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డి




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** అఖిల భారత రెడ్డి సంఘము వైయస్సార్ జిల్లా రైతు విభాగం అధ్యక్షునిగా చాపాటి సుదర్శన్ రెడ్డి, రెడ్డి సంఘం జిల్లా కార్యదర్శిగా లింగారెడ్డి శివశంకర్ రెడ్డి లను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డిలు మంగళవారం తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డిలు మాట్లాడుతూ వైయస్సార్ కడప జిల్లా అఖిల భారత రెడ్డి సంఘం రైతు విభాగం జిల్లా అధ్యక్షులుగా చాపాటి సుదర్శన్ రెడ్డిని, అలాగే రెడ్డి సంఘం జిల్లా కార్యదర్శిగా లింగారెడ్డి శివశంకర్ రెడ్డి లను నియామకం జరిగినట్లు తెలిపారు. పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము. రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము అని తెలిపారు.

## ఎస్సారైటీ లో సిమెంటు ఇట్స్ సస్టైనబులిటీ పై వన్ డే సెమినార్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జువారి సిమెంట్ ఇండస్ట్రీస్ వారి సహకారంతో మంగళవారం సిమెంటు ఇట్స్ సస్టైనబులిటీ అనే అంశం పైన బిటెక్ సివిల్ విద్యార్థులకు వన్ డే సెమినార్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ సెమినార్ లో భాగంగా జువారి సిమెంట్స్ లిమిటెడ్ ఏపీ తెలంగాణ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం మురళీకృష్ణ సిమెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ లేటెస్ట్ టెక్నాలజీ మరియు అడ్వాన్స్ స్ట్రక్చరల్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ యాక్టివిటీస్ మొదలగు విషయాలను వివరంగా తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సెమినార్ల ద్వారా విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్ రెడ్డి, సివిల్ హెచ్ఓడి డాక్టర్ చిన్న సురేష్ బాబు, సివిల్ విభాగపు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయ కీర్తిలో అకడమిక్ కన్సల్టెంట్ల భాగస్వామ్యం అవసరం

### వై.వి.యు.ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



**వై.వి.యు.. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** విశ్వవిద్యాలయం జాతీయస్థాయి ర్యాం కులు పొందడంలో అకడమిక్ కన్సల్టెంట్ల పాత్ర కూడా కీలకమని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. విశ్వవిద్యాలయంలోని అన్నమాచార్య సేనేట్ హాల్లో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ తో కలిసి వీసీ అకడమిక్ కన్సల్టెంట్లు తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ప్రతి అకడమిక్ కన్సల్టెంట్ మల్టీ డిసిప్లినరీ సబ్జెక్టుల్లో విజ్ఞానాన్ని పొందాలని, బలమైన బయోడేటా ను రూపొందించుకోవాలన్నారు. సబ్జెక్టుల్లో విస్తృత జ్ఞానాన్ని పొందడమే కాకుండా, పరిశోధనా పత్రాలను ఎక్కువగా రాయాలని, విశ్వవిద్యాలయం పేరుతో వాటిని ప్రచురించాలన్నారు. బోధనా నైపుణ్యాల్ని పెంపొందించుకోవాలని సూచించారు. 110 జీవోను అమలుచేయడానికి ప్రయత్నిస్తామన్నారు. అలానే మంచి బోధకులుగా పరిశోధకులుగా తయారయ్యేందుకు అవసరమైన సౌలభ్యాలు కల్పిస్తామన్నారు. ఇతర ప్రముఖ విశ్వ విద్యాలయాల్లోని ఫ్యాకల్టీ తో కలసి పరిశోధన పత్రాలు రాయాలని అందుకు తమ సహకారం ఉంటుందన్నారు. ఎన్.పీ.టీ.ఇ.ఎల్, స్వయం వంటి టీచింగ్ ప్లాట్ ఫామ్ ల ద్వారా నిరంతరం కోర్సులు చదువుతూ జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. బోధన పరిశోధన సామర్థ్యాలు మెండుగా ఉన్నప్పుడు వివిధ అవకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెంచడంలో కూడా మీ పాత్ర కూడా ఉంటుందన్నారు. విశ్వవిద్యాలయం అప్పజెప్పిన బాధ్యతలను జాగ్రత్తగా నిర్వర్తించాలని సూచించారు. యోగివేమన విశ్వవిద్యాలయంలో ఉన్న మనం సమదృష్టి, సమ భావన, సమతుల్యత తో వేమన ఫిలాసఫీని పాటించాలని సూచించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ కూడా పలు సూచనలు చేశారు. అకడమిక్ కన్సల్టెంట్లు హరినాథ్ రెడ్డి, వీరప్ప, వెంకటేష్, రమణ, దామోదర్, మానస పలు సమస్యలను ఉపకులపతి దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో అకడమిక్ కన్సల్టెలు పాల్గొన్నారు.


## బడా బాబుల రుణాల మాఫీ ఎందుకు..?

### వైసిపి సూటి ప్రశ్న
### వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ మాడిశెట్టి శివకుమార్




**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా రూ. లక్షల కోట్లు రుణాలు పొందిన బడా పారిశ్రామికవేత్తల రుణాలను మాఫీ చేయడం ఎందుకని వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ మాడిశెట్టి శివకుమార్ ప్రశ్నించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని కూటమి ప్రభుత్వం ఈ ఐదు ఏళ్లలో సుమారు రూ.6.15 లక్షల కోట్ల మేర రుణాలు మాఫీ చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. బ్యాంకుల ద్వారా పేదలు సామాన్య రైతులు తీసుకుంటున్న రుణాలను ముక్కు పిండి వసూలు చేసే యంత్రాంగం బడా బాబుల రుణాలను మాత్రం మాఫీ చేయడం వెనుక మర్మం ఏమిటో ప్రజలకు అర్థం కాని విషయమని ఆయన ఎదేవా చేశారు.రూ. లక్షల, కోట్ల నిధులతో దేశ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన చేయవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఒకవైపు దేశంలో వ్యవసాయ రంగంపై ఆధారపడి పండిస్తున్న 70 శాతం మంది ప్రజలు పాము కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా దుర్భర పరిస్థితిలో రాజ్యమేలుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతాంగ సమస్యలపై అటు కేంద్ర ప్రభుత్వం కానీ మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వము కానీ స్పందించకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తుందని తాండవిస్తోందని ఉపాధి అవకాశాలు లేక దిక్కుతోచని యువత బలవన్మరణం మరణాలకు పాల్పడుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను ప్రైవేటు పరం చేస్తూ అందిన కాడికి కమిషన్ల రూపంలో దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పొరపాలికలోని ప్రభుత్వ స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు ధారా దత్తం చేసేందుకు వీలుగా చర్యలకు ఉపక్రమించడం ప్రజా ద్రోహం అవుతుందని ఆయన గుర్తు చేశారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్నారని తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మారెడ్డి జోగిరెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలోని 34 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన పద్నాలుగు లక్షల డెబ్భై ఆరు వేల తొమ్మిది వందల పన్నెండు రూపాయలు విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో, బిటెక్ రవి కృషితో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సాయం అందుతోందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ భారతి రెడ్డి జన్మదిన వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో మాజీ నూర్ భాషా సంఘం చైర్మన్ ఓ రసూల్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డి 49వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీ రెడ్డి జన్మదినం సందర్భంగా కేకును మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చైర్మన్ చిన్నప్ప, వైఎస్ఆర్సిపి వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి , వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిదేరంగుల చంద్రమౌళి, మాజీ కౌన్సిలర్ నాగరాజు, కో ఆప్షన్ మెం బర్ చంద్రమౌళి ఎస్టి నాయకుడు అంజన్నప్ప, నూరుల్లా, కనక, బ్యాటరీ ప్రసాద్ లు కేక్ కట్ చేసిపంపిణీ చేశారు, అనంతరం తోపుడుబండ్ల వ్యాపారస్తులకు రసూల్ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ భారతి రెడ్డి నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలుతో, సుఖసంతోషాలతో, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా మల్లేలమ్మ తల్లి వార్షికోత్సవం



వేంపల్లె మేజర్ న్యూస్: ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీలో శ్రీమల్లేలమ్మ తల్లి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆలయ చతుర్దశ వార్షికోత్సవ పూజల్లో భాగంగా అర్చకుడు శాకల్య గురుమూర్తి నైతృత్వంలో విశేష సుగంధ ద్రవ్యాలతో వివిధ పూజలు నిర్వహించారు. అమ్మవారిని తోమాలలతో అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, మాజీ డైరెక్టర్ కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మంగళ వాయిద్యాలతో గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్నే ఆకట్టుకున్న బీరం విద్యార్థుల సృజనాత్మక ప్రతిభ



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ముంబైలోని జాతీయ స్థాయి విద్యా మరియు మానవ వనరుల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ అంశంపై జరిగిన జాతీయ స్థాయి చిత్రలేఖన, అందమైన అక్షరాల రాత పోటీలలో బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు దేశవ్యాప్తంగా తమ ప్రతిభను చాటుకుని ఘన విజయం సాధించారు.స్వచ్ఛ భారత్ అంశాన్ని ఆధారంగా చేసుకుని నిర్వహించిన ఈ పోటీలలో మొత్తం 26 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. వీరిలో విజయం సాధించిన విద్యార్థులు రానున్న జనవరి నెలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం మరో విశేషం. ఈ సందర్భంగా వారికి ప్రశంసాపత్రాలు, షీల్డులు, జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా బీరం విద్యాసంస్థల అధినేత, కడప జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ, "ఏ పోటీలోనైనా గెలుపు సాధించాలంటే ముందుగా వినిపించేది బీరం విద్యార్థుల పేరే. చేతిరాత మన వ్యక్తిత్వానికి, శ్రద్ధకు, సహనానికి, సృజనాత్మకతకు అద్దంలాంటిది" అంటూ విద్యార్థులను అభినందించారు.అలాగే సంస్థ చైర్‌పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, ప్రిన్సిపల్ శ్వేత మాట్లాడుతూ, "రాబోయే రోజుల్లో ఏ పోటీ జరిగినా గెలుపు పేరు మొదట వినిపించేది మా బీరం విద్యార్థులదే" అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆర్జియూకేటీ క్యాంపస్ టోర్నమెంట్ పోటీల్లో విజయం

### - ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆర్జియూకేటీ అంతర్ క్యాంపస్ టోర్నమెంట్ పోటీల్లో ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు అద్భుత విజయాలు సాధించారని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. ఈనెల 4 నుండి 6 వరకు నూజివీడు క్యాంపస్లో బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, సింగిల్, డబుల్స్ విభాగాల్లో, వాలీబాల్, చెస్ పోటీల్లో విధ్యార్థులు విజేతలుగా నిలిచారు. అలాగే అంతర్ విశ్వ విద్యాలయం సౌత్ జోన్ టోర్నమెంట్ లకు విధ్యార్థులు ఎంపికయ్యారు. వీరి పట్ల డైరెక్టర్ తో పాటు ఏఓ డా.రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, ఫిజికల్ డ్కెరెక్టర్లు రమణారెడ్డి, బాల, ఓబయ్య, షంషాద్ బేగం అభినందించారు. ఈ విజయాలు ఆర్జియూకేటీ విద్యార్థుల ప్రతిభ, కృషి, క్రీడా స్ఫూర్తికీ నిదర్శనమన్నారు.

## ఎస్టియు 79వ రాష్ట్రమహాసభలను జయప్రదం చేద్దాం

### -ఎస్టియు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి




కలసపాడు మేజర్ న్యూస్ ఈ నెల 13 మరియు 14వ తేదీలలో కడపలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరము నందు జరగబోవు రాష్ట్రోపాధ్యాయ సంఘం 79వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్టియు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి ఉపాధ్యాయులను కోరారు. కలసపాడులోని ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ ఎస్.మస్తాన్ వలి మరియు ఉపాధ్యాయులకు ఆహ్వాన పత్రికలు అందజేసిన తదనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ,ఈ సమావేశాలు ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయిశ్రీనివాస్ అధ్యక్షతన,రాష్ట్రప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి నేతృత్వంలో రెండు రోజులపాటు ఘనంగా జరుగుతాయన్నారు.ప్రభుత్వ విద్య,ఉపాధ్యాయరంగ సంక్షేమమే ధ్యేయంగా 78 సంవత్సరాలుగా అలుపెరుగని కృషి చేస్తూ,79 వసంతంలోకి అడుగుపెడుతున్న సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానం గల ఎస్టియు రాష్ట్ర మహాసభలు కడపలో జరగడం సంతోషించదగిన అంశమన్నారు.ఈ సమావేశాలలో మొదటిరోజు కార్యవర్గ సమావేశము,రెండవరోజు మహా ర్యాలీ,విద్యాసదస్సు మరియు కౌన్సిల్ సమావేశాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశాలలో ప్రస్తుతం ప్రభుత్వ విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరి తదితర సమస్యలపై చర్చించడంతోపాటు, భవిష్యత్ కార్యాచరణ దిశగా చర్చ జరుగుతుందన్నారు.కావున జిల్లా వ్యాప్తంగా ఉండే ఎస్టీయూ శ్రేణులు,విద్యావంతులు, ఉపాధ్యాయులు,మేధావులు, సంఘ శ్రేయోభిలాషులు అందరూ 14 వ తేదీ జరిగే విద్యాసదస్సుకు హాజరై మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష, ప్రధానఆర్థిక కార్యదర్శులు ఎస్.వి.సత్యనారాయణ, ఎం.బాలరాజునాయక్, పి.గురుప్రసాద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్.శివారెడ్డి,జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు కె.వి.సత్యనారాయణ జిల్లాకమిటీ సభ్యులు జి.రమణారెడ్డి,మూల రామకృష్ణారెడ్డి,జిల్లా కౌన్సిలర్ వినోద్ కుమార్,మండల శాఖ గౌరవాధ్యక్షులు బి.భాస్కర్ రెడ్డి, రవి క్రీస్తుదారి,మండల నాయకులు కె.వి భాస్కర్ రెడ్డి,గురప్ప పాల్గొన్నారు.

## హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించండి - మాతృ మరణాలు నివారిద్దాం..!

### డాక్టర్ జి రాజేష్ కుమార్



బద్వేల్ మేజర్‌న్యూస్ : బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రధాన మంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమాని మంగళవారంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి రాజేష్ కుమార్, మరియు సంజీవిని ప్రైవేట్ హాస్పిటల్ బద్వేల్ స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ శివ లలిత వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ రక్తహీనత లేకుండా, మంచి బలవర్ధకు ఆహారం తీసుకొని సురక్షక కాన్పు కావాలని అదేవిధంగా స్త్రీ వ్యాధి నిపుణులు మరియు వైద్యాధికారులు దగ్గర గర్భవతి సమయంలో సలహాలు సూచనలు తీసుకుని ఆసుపత్రుల నందు జరుగు రక్త పరీక్షలు, హైపర్ టెన్షన్ డయాబెటిస్ మొదలగు పరీక్షలు అన్నీ కూడా ఉచితముగా గవర్నమెంట్ హాస్పిటల్ నందు అందించబడునని అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో కాన్పు జరిగినట్లయితే ఉచిత వైద్యము ఉచిత రక్త పరీక్షలు ఉచిత రవాణా కొరకు 108, మరియు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద ప్రతి మొదటి కాన్పుకు రెండు విడతలగా 5000 రూపాయలు, ప్రభుత్వాసుపత్రుల్లో కానుకైతే పట్టణము 600 అదే గ్రామీణ ప్రాంతంలో అయితే 1000 రూపాయలు మరియు ప్రైవేట్ హాస్పిటల్లో మరియు గవర్నమెంట్ హాస్పిటల్ నందు కాన్పు అయిన వారికి ఆరోగ్యఆసరా కింద ఐదులూరు వేల రూపాయలు అందించబడినని పేర్కొన్నది. అనంతరం ఆశా డే జరిపి గ్రామ గ్రామీణ గ్రామీణ ప్రాంతంలో సీజన్లో వచ్ జ్వరాలను, స్క్రబ్ టైపస్ మొదలగు జ్వరాలను గుర్తించి సరైన సమయంలో సరైన వైద్యం అందించాలని ప్రతి జ్వరం కేసును ఆన్లైన్లో నమోదు చేసి ప్రజలకు అవగాహన కల్పించి, అదే విధంగా సంక్రమణ, అసంక్రమణ వ్యాధులైన బీపీ, షుగర్ క్యాన్సర్ లక్షణాలు ఉన్నటువంటి వారిని గుర్తించి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు జరిపి ఏదైనా అంగవైకల్యం ఉన్నటువంటి వారిని గుర్తించి పై అధికారులకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంత ఉందని సిబ్బందికి ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ ప్రతి నెల 9వ తారీకు జరుగును ప్రధానమంత్రి మాతృత్వం అభియాన్ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్లు ఇచ్చినటువంటి సలహాలు సూచన పాటించి మంచి పోషక ఆహారాన్ని తీసుకొని రక్తహీనత లేకుండా చూసుకోవాలని అదేవిధంగా అంగన్వాడి సెంటర్లు ఇచ్చినటువంటి పోషకాహారం కూడా ఉపయోగించుకొని రక్తహీనత లేకుండా ఏఎన్ఎం వరకు ఇచ్చు రక్తహీనత మాత్రలు గర్భవతి సంఘంలో 180, 360 క్యాల్షియం మాత్రలు తీసుకోవాలని లింగ నిర్ధారణ చట్టంపై గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించి ఆడైనా మగైనా ఇద్దరు సమానమని బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పైన గర్భిణీ స్త్రీలకు వివరించడమైనది తధానంతరము గర్భిణీ స్త్రీలందరికి బద్వేల్ సంజీవిని హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ వెంకట సుమన్ గారు అల్పాహారము ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ కుమార్ డాక్టర్ శివ లలిత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మరియు విలేజి హెల్త్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్న మైనది.

సూర్య
www.suryaa.com
బుధవారం 10 డిసెంబర్ 2025

# మహిళా స్వాలంబనకు కృషి

## ఘనంగా పిఎం ఉష కార్యక్రమం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మహిళా స్వాలంబనకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. మంగళవారం పిఎం ఉష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఏఐ మీద సర్టిఫికేట్ కోర్సును పూర్తి చేశామని, పిఎం ఉష కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ కళాశాలను ఎన్నుకోవడం అభినందనీయం అన్నారు. రెండు ప్రత్యేకమైన అంశాలపై రిసోర్స్ పర్సన్స్ పల్లా యశస్వి, రాపర్తి శ్రావని విధ్యార్థులకు వివరించారు. 120 మంది విద్యార్థినిలు పాల్గొని జయప్రదం చేశారు. అలాగే సర్టిఫికేట్ లు ప్రధాన చేసి, రిసోర్స్ పర్షన్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఎం ఉష కోఆర్డినేటర్ డా.కొండా సతీష్ తదితర అధ్యాపకులు డా.ఓబుల్ రెడ్డి, డా.బాలగొండ గంగాధర్, డా.మల్లేశ్వరమ్మ, డా.నాగలక్ష్మిదేవి పాల్గొన్నారు.

# ఆర్ఎస్‌యు నియోజకవర్గ అధ్యక్షుడిగా అశోక్ కుమార్ రెడ్డి




పులివెందుల మేజర్‌న్యూస్ : రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ పులివెందుల రూరల్ఆర్ ఎస్ యు పులివెందుల నియోజవర్గ అధ్యక్షుడిగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ చేతుల మీదుగా అశోక్ కుమార్ రెడ్డిని కండువా వేసి సంఘం లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్యు పులివెందుల నియోజకవర్గ అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పులివెందుల నియోజకవర్గం బాధ్యతలు నాకు అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి మరియు జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో విద్యారంగ సమస్యల పరిష్కార సాధన కోసం. సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కార సాధన కోసం. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విద్యార్థులకు ఇచ్చిన హామీలు సాధన కోసం నా వంతు కృషి చేస్తానని ఆయన విలేకరులకు తెలిపారు.

# నూతన ఎస్సైను కలిసిన జనసేన నాయకులు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సుభాన్ ను మంగళవారం కలసపాడు మండల బద్వేల్ నియోజకవర్గ జనసేన నాయకులు బవనాసి ఈశ్వర్ రెడ్డి మండల జనసేన నాయకులు బారు పాండు దిలీప్ మురళి కాశిరెడ్డి శ్రీను ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని వారు ఎస్సై ను కోరారు.

# ఉప్పలూరులో సంతకాల సేకరణ



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటుకరణను వ్యతిరేకిస్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని, ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు గ్రామంలో చేపట్టినట్లు ముద్దనూరు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది పాల్గొన్నట్లు తెలిపారు.

# మల్లికార్జునపురంలో తాగునీటి సమస్య

## బోరు బావులు దగ్గరికి వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నాం ప్రజలు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలోని ఎర్రబల్లె పంచాయితీ మల్లికార్జునపురం గ్రామంలో గత వారం రోజుల నుంచి నీటి కోసం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఉన్న బోరుకు సంబంధించి మోటర్లు చెడిపోవడంతో వారం రోజులుగా నీరు సరఫరా కాలేదు. దీంతో గ్రామ ప్రజలు నీటి కోసం గ్రామ సమీపంలో ఉన్న తోటల దగ్గరున్న బోరు బావులు దగ్గరికి వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. వారం రోజుల నుంచి నీరు రాకున్నప్పటికీ సంబంధిత అధికారులకు తెలియజేసిన చూసి చూడనట్లు వివరిస్తున్నారు తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న మోటర్లు మరమ్మతులు గురికావడంతో వాటిని తయారు చేసే నాధుడే లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సెక్రటరీకి తెలియజేసిన ఆయన నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వారు ఆపోతున్నారు. వారం రోజులుగా నీరు సరఫరా కాకపోతే పనులు ఎలా చేసుకోవాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఏ పని చేయాలన్నా నీరు అవసరం అలాంటిది నీరు వారం రోజుల నుంచి రాకపోతే పరిస్థితి ఎలా ఉంటుందని వారు ఆపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మల్లికార్జునపురంలో మరమ్మత్తులు గురైన మోటర్లను మరమ్మతులు చేసి తాగునీటి సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో భారతిరెడ్డి జన్మదిన వేడుకలు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డి 49వజన్మదిన వేడుకలను పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. భాకరాపురం సమీపంలోని జగన్ క్యాంపు కార్యాలయంలో వైయస్ భారతీ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ వరప్రసాద్ పట్టణ అధ్యక్షుడు హల్ గంగాధర్ రెడ్డి ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప మున్సిపల్ మాజీ చైర్మన్ రుక్మిణి దేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు మంచి పెట్టారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ భారతి రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. వైయస్ భారతి రెడ్డి పేద పిల్లల కోసం ఉచితంగా పాఠశాలను నడుపుతున్నారు. వేలాది మంది పిల్లలు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు అన్నారు పిల్లల దగ్గర నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండా వారికే ఉచితంగా పుస్తకాలు యూనిఫాంలు పంపిణీ చేస్తున్నారన్నారు కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న కో ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి కలందర్ విజయ్ బాబ్జాన్ పద్మనాభ రెడ్డి కనక గంగరాజు మల్లెల పుల్లయ్య రసూల్ కార్తీక్ కృష్ణమూర్తి కోళ్ల భాస్కర్ సూరి తొండూరు రమేష్ సాక్షి శీను సంపత్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఆయిల్ పంటను వేస్తే అధిక నూనె దిగుబడులు



**బి కోడూర్ మేజర్‌న్యూస్ :** రైతులు ఒక ఏకరాలోఆయిల్ పంటను వేస్తే అధిక నూనె దిగుబడిని ఇచ్చే ఒక బాహువార్షిక పంట అనిపరిశోదన సస్థానం శాస్త్రవేత్త తిరుపతి తెలిపారు. మంగళవారం నాడు పామ్ ఆయిల్ సాగు విస్తరణకు అనుకూలతలు , ప్రతికూలతలపైన అధ్యయనం చేయుటకు జాతీయ ఆయిల్ పామ్ పరిశోదన సస్థానం, పెదవేగి ఏలూరు జిల్లా నుండి వచ్చిన శాస్త్రవేత్త తిరుపతి అట్లూరు, బద్వేల్, బి. కోడూర్ , కలసపాడు మండలాల్లో పర్యటించి, రైతులతో చర్చించారు. అనంతరంబి కోడూర్ మండలం మెకావారిపల్లె రైతు సేవ కేంద్రం, కలసపాడు మండలం లోని మహానందిపల్లె రైతుసేవా కేంద్రం లో స్థానిక ఉద్యనాధికారి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి రైతులతో చర్చించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామ్ ఆయిల్ పంట అనేది ఏకరాలో అధిక నూనె దిగుబడిని ఇచ్చే ఒక బాహువార్షిక పంట. నూనెల దిగుమతి భారం తగ్గించుకొనుటకు రైతుల ఆదాయం పెంచుటకి కేంద్ర ప్రభుత్వం చే సాగును ప్రోత్సహించ బడుతున్నది. దీని సాగు విస్తరణ అనేది వాతావరణ పరిస్తితి అంటే గాలిలో వుండే తేమ శాతం, సరాసరి కురిచే వర్శపాత వివరాలు, ఉష్టోగ్రత , నేల స్వభావం , నీటి లభ్యత, ప్రస్తుతం వుండే నీటివనరులు వంటి అంశాలపైన ఆదారపడి వుంటుంది. ఈ వివరాలను రైతులని అడిగి తెలుసుకోవాడమే కాకుండా సంబంధిత వివరాలతో కూడిన డాటాను సంబధిత అడికారులనుంది తీసుకోవడం జరిదినది. ఈ పంట బెట్టను తట్టుకోలేదు. బెట్ట పరిస్తుతులలో దిగుబడి పైన ప్రభావం పడుతుంది. సంవత్సరం పొడవునా నీరు ఇవ్వగలిన, నీరు నిల్వ వుండని , అదిక సేంద్రీయ కర్బనం వుండే నెలలు సాగు కి అనుకూలం అని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అందె ఆర్థిక మరియు సాంకేతిక ప్రోత్సాహకాలు, ,మార్కెటింగ్ వంటి విషయాలను వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఉద్యానధికారి జయ భరత్ రెడ్డి, సంబది త రైతు సేవ కేంద్ర సహాయకులు , రైతులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు ముందుండాలి : మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ముందు ఉండాలని మైదుకూరు మాజీ శాసనసభ్యులు వైయస్ఆర్ సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చేర్మెన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన దువ్వూరులోని సివివి కళ్యాణ మండపం నందు మండల కార్యకర్తల సమావేశము, గ్రామ కమిటీల నియామకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్కహామీ పూర్తిస్థాయిలో అమలు పరచలేదన్నారు. ఇందుకోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను తెలియజేయాలని తెలిపారు. మరో మూడు ఏళ్లలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. అప్పుడు ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. కావున ప్రతి కార్యకర్త తమ వంతు కృషిగా ఈ మూడు సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మండలంలో ప్రస్తుతం ఇప్పుడు ఎవరైతే వైయస్ఆర్ సీపీని నమ్ముకుని ఉంటారో అటువంటి వారికి అధికారంలోకి వచ్చిన తర్వాత గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి , జడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య యాదవ్, వైసిపి నాయకులు రమణయ్య నాయుడు, చిరాకి భాష , దండు చెన్న రాయుడు, జెర్రీ హరికృష్ణ యాదవ్, బొంతపల్లి వెంకట సుబ్బారెడ్డి, నారుపల్లె అంకిరెడ్డి, యెమిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి , సంఘన లక్ష్మీనారాయణ రెడ్డి, నారుపల్లె విజయభాస్కర్ రెడ్డి, ఇరగంరెడ్డి పద్మనాభ రెడ్డి ,బుసా నారాయణరెడ్డి, యనమల రవీంద్రారెడ్డి, కాషా సుదర్శన్ రెడ్డి,జె. ఆనందరావు, జె. రవికుమార్, జె.రఘు, పల్లె రామయ్య, డి. నరసింహయ్య శెట్టి, శ్రీకాంత్ రాయల్, కడ్డీల నాగరాజు, కొట్టే మురళి, 23 గ్రామ పంచాయతీలకు చెందిన వైయస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నందు ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి.విజయ జ్యోతి గారి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముబారక్ భాషా ,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఎస్ఎండి సిద్ధిక్, ఆధ్వర్యంలో, బర్తడే కేక్ ను కట్ చేసి,, శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక కార్యకర్త జాబిర్ అలీ మాట్లాడుతూ దేశానికి, శ్రీమతి సోనియా గాంధీ గారు దేశానికి,చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్చార్జులు, షామీర్ హుస్సేన్,అంజన్ కుమార్ యాదవ్, దాసరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



**పులివెందుల మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని పోలీస్ కళా జాగృతి బృందం ఇంచార్జ్ నరస రామ్ అన్నారు. మంగళవారం పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో పోలీస్ కళా జాగ్రతి బృందం యువత మేలుకో నాటక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పులివెందుల ఏఎస్ఐ వర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని అన్నారు విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ మీ తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు నెరవేర్చాలన్నారు మత్తు పదార్థాలు వాడిన అమ్మిన ఆశ్రయం కల్పించిన దానికి శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు కాల్ చేసి తెలియజేయాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడటం వల్ల ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలు సమాజంలోని రుగ్మతలు వాటి వలన కలిగే అనర్థాల గురించి వివరించడం జరిగిందన్నారు అనంతరం ఏ ఎస్ఐ మల్లయ్య మాట్లాడుతూ యువత మేలుకో మత్తు నుండి తేరుకో డ్రగ్స్ వద్దు జీవితం వద్దు మత్తు పదార్థాలు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ బి హెచ్ సి మస్తాన్ బృంద సభ్యులు సుశీల మేషక్ బాబు ఉదయ్ కుమార్, శ్రీరామ్ కుమార్ మధుసూదన్ కరుణాకర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మెరుగైన ఫలితాలు సాధిస్తాం

**ఎంఈఓ ప్రసాదు**



రాజుపాళెం,మేజర్ న్యూస్: విద్యాశాఖ ఆదేశాల మేరకు పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ప్రసాదు తెలిపారు మంగళవారం సాయంత్రం కొర్రపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న స్టడీ అవర్స్ ను తనిఖీ చేశారు అక్కడి ఉపాధ్యాయులకు ఎంఈఓ పలు సూచనలు చేశారు విద్యార్థులతో మాట్లాడారు ప్రతిరోజు ఉదయం సాయంత్రం 10వ తరగతి విద్యార్థులకు వచ్చే మార్చి 15వ తేదీ వరకు స్టడీ అవర్స్ ను మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎంఈఓతెలిపారు విద్యార్థులకు రోజుకు ఒక సబ్జెక్టులో 20 మార్కులకు స్లిప్ టెస్ట్ నిర్వహించి మరుసటి రోజు లీపు యాప్ లో నమోదు చేస్తామన్నారు మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి 600 మార్కులు సాధించే విధంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు.

# సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాల సదస్సును జయప్రదం చేయండి

### సదస్సుకు జాతీయ కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య రాక - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 12వ తేదీన ఈనెల 12వ తేదీన ప్రొద్దుటూరు పట్టణంలో జిల్లా స్థాయి సదస్సు జరుగుతున్నదని ఈ సదస్సుకు బద్వేల్ ప్రాంతంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ కోరారు మంగళవారం స్థానిక జీవి భవనం నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూభారతదేశంలో పేదల పెన్నిధిగా పురుడు పోసుకున్న సిపిఐ ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి అనునిత్యం ప్రజల పక్షాన నిలబడుతున్న కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నటువంటి తరుణంలో ఈ దేశ ఆర్థిక రాజకీయ అభివృద్ధిలో పాలకులు చేస్తున్న పాపాలను ఎండగడుతూ ప్రజా బహుళయానికి తెలిసే విధంగా ఈ సదస్సు జరుగుతున్నదని దేశంలో నరేంద్ర మోడీ అధికారం నేర్పించిన తర్వాత అన్ని వ్యవస్థలు నాశనం చేసి నేడు అర్బన్ నక్సలైట్ల పేరుతో కమ్యూనిస్టులపై కాలు ఇవ్వడం సరికాదని దేశ సమగ్రతకు రక్షణకు ఎంతోమంది త్యాగదనులు పోరాటం చేసి నిలబెట్టుతున్న ఎర్రజెండా ను ఈ దేశంలో లేకుండా చేయాలని చూస్తే అది పగటి కలలు తప్ప మరొకటి కాదని ప్రజా వ్యతిరేక విధానాల అవలంబించే ఏ పార్టీలు ఈ దేశంలో బ్రతికి బట్టకట్టిన దాఖలాలు లేవని ప్రభుత్వాలు ఆ విధమైనటువంటి ఆలోచనతో చేస్తే వారికే పప్పు తప్పదని మానవ శరీరంలో ఎరుపు రక్తం ఉన్నంతవరకు ఈ దేశంలో ఎర్రజెండాకు తిరిగే లేదన్నారు ఈ సదస్సుకు సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కే రామకృష్ణ గారు ఉద్యమాల ముద్దుబిడ్డ వెనుకబడిన రాయలసీమ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న గుజ్జుల ఈశ్వరయ్య గారు హాజరవుతున్నారని ఈ సదస్సులో ప్రతి పార్టీ సభ్యుడు ప్రజాసంఘాల నాయకులు క్రమం తప్పకుండా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏరియా సహాయ కార్యదర్శిలు పివి రమణ ఇమ్మానుయేల్ పట్టణ సహాయ కార్యదర్శి కొంగూరు నాగరాజు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ పట్టణ నాయకులు తిరుమల కొండయ్య పాల్గొన్నారు.




## నల్లపురెడ్డిపల్లె గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు గత ఐదు రోజుల నుంచి నల్లపురెడ్డి పల్లె ప గ్రామంలో ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసర ప్రాంతాలలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు అలాగే ఎర్ర బల్లె గ్రామంలో మెగా క్యాంపు నిర్వహించి పరీక్షలు ఉచిత పరీక్షలు నిర్వహించారు. మంగళవారం నల్లపురెడ్డి పల్లె గ్రామంలో వర్షాలు పరిశు భ్రత. జాతీయ ప్రచారం ప్రజల సమానత్వం కోసం గ్రామంలో ర్యాలీ నిర్వహించి కూడలి సర్కిల్లో మానవహారం నిర్వహించారు సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సంబంధించిన విద్యార్థులు గతం వారం రోజులుగా నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో పరిశుభ్రత పాటించాలని విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు.

## విశాఖలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయాలి

### బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహాసభలు కరపత్రాల ఆవిష్కరణ

**గోపవరం మేజర్‌న్యూస్ :** విశాఖలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలుజయప్రదం చెయ్యాలిఅని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కన్వీనర్ యం.చిన్ని తెలిపారు.స్థానిక నాలుగు రోడ్ల కూడలి బిల్డింగ్ కార్మికుల అడ్డా వద్ద డిసెంబర్ 31 తేదీ నుంచి జనవరి 4 తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఏపీ బిల్డింగ్ఏ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మహాసభలు విశాఖపట్నంలో జరగనున్నాయన్నారు. ఈ మహాసభలకు దేశ వ్యాప్తంగా 2 వేల మంది ప్రతినిధులు, 10 దేశాలు నుంచి కార్మిక సంఘాల నాయకులు హాజరు కానున్నారన్నారన్నారు. జనవరి 4 తేదీన లక్ష మందితో బహిరంగ సభ జరగనుందని తెలిపారు. డిసెంబర్ 27 నుంచి జనవరి 2 తేదీ వరకు సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్నాయని తెలిపారు. సాంస్కృతిక ఉత్సవాలకు ప్రముఖ సినీ నటులు ప్రకాశ రాజ్, సుద్దాల అశోక్ తేజ్, సింగర్ మంగ్లీ మరి కొంతమంది హాజరు కానున్నారని తెలిపారు. బద్వేలు పట్టణంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జనవరి 4 తేదీన జరగనున్న బహిరంగ సభను, సాంస్కతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. మహాసభల్లో కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్లు రద్దు కోసం, సమాన




పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, కనీస వేతనం నెలకు రూ.26,000/-లు ఇవ్వాలనీ, స్కీం వర్కర్లను, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డైలీవేజ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలనీ,బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలనీ, బిల్డింగ్ కార్మికుల పెండింగ్ క్లైమ్ లను పరిష్కరించాలని, హమాలీ, ఆటో, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ తదితర అసంఘటిత రంగ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలనీ, విద్యా, వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగించాలనీ, కనీస పెన్షన్ నెలకు రూ.9 వేలు ఇవ్వాలనీ, ఓపిఎస్‌ను అమలు చెయ్యాలనీ, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చెయ్యాలనీ మహాసభల్లో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. మహాసభలకు అన్ని వర్గాలు ప్రజలు,కార్మికులు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## బిసి భవన్ కు నిధులు మంజూరు చేయాలని వినతి

కడప టౌన్, మేజర్ న్యూస్: కడప జిల్లా బిసి సంక్షేమ సంఘ%శీ% అభ్యర్థన మేరకు మైదుకూరు శాసన సభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ సూచనతో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ యాదవ్ కడప నగరంలో ఉన్న బిసి భవనమనకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం,రూ. 25,00000. మంజూరు చేయమని జిల్లా కలెక్టర్ అధికార పత్రం ఇవ్వడం జరిగింది, నిధులు మంజూరుకు సహాయ సహకారాలు అందించిన మైదుకూరు శాసన సభ్యులు పుట్ట సుధాకర్ యాదవ్ కి,ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ యాదవ్ కి, కడప జిల్లా బిసి సంక్షేమ సంఘ%శీ% కమిటీ ఒక ప్రకటన ద్వారా కృతజ్ఞతా అభివందన ములు తెలిచేయడం జరిగింది. ఇందుకు సహకరంచిన చేసిన బొర్రా రామాంజనేయులు కి, భాస్కర్ యాదవ్ కి, పుల్లయ్య కి ధన్యవాదములు తెలియచేయడ మైనది కృతజ్ఞతలు తెలిపిన బిసి సంఘం నాయకులు. జిల్లా అధ్యక్షులు బత్తాల లింగమూర్తి, వర్కింగ్ ప్రసిడెంట్ గోవింద్ నాగరాజు, గౌరవ అధ్యక్షులు గురుస్వామి, ప్రధాన కార్యదర్శి ములూకాని త్రివిక్రమ్, జిల్లా ఉపాధ్యక్షులు రెళ్ల ముని రత్నం గౌడ్,ఆర్ల గంగయ, గౌరవ సలహా దారులు సుంకేసుల ఖాదర్ భాష, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు కల్యా సుధాకర్,కోశాధికారి మునుబోలు శ్రీనివాసులు,నగర కమిటీ అధ్యక్షులు నరసింహా నగర కమిటీ ప్రధాన కార్యదర్శి గొడుగు హరికుమార్, నగర కమిటీ ఉపాధ్యక్షులు సురేంద్ర, యువజన అధ్యక్షులు సిఆర్ఐ సునీల్, జయంత్ పాల్గొన్నారు.

## స్కాలర్లు యు.జీ.సీ. నెట్ అర్హత సాధించాలి

### వై.వీ.యూ వీ.సీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్



వైవియూ పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ : విశ్వవిద్యాలయంలోనిప్రతి స్కాలర్ యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత సాధించాలని యోగివేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ఆకాంక్షించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉచ్చతర శిక్ష అభియాన్ సహకారంతో జరుగుతున్న యు జి సి, సి.ఎస్. ఐ. ఆర్. నెట్ శిక్షణ తరగతులకు విశ్వవిద్యాలయ ఉపకులపతి హాజరయ్యారు. పరిపాలనాపరమైన విధులతో నిత్యం బిజీగా ఉన్న విశ్వవిద్యాలయ ఉపకులపతి విద్యార్థులకు ప్రత్యక్షంగా సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదున్నర గంటల వరకు తరగతులు తీసుకున్నారు. బోధన వైఖరులు (టీచింగ్ ఆప్టిట్యూడ్) గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ నిర్వహించే పరీక్షలు ఉత్తీర్ణత సాధిస్తే లెక్చరర్ షిప్ కు అర్హత లభిస్తుందన్నారు. నిత్యం సాధన చేయాలని సూచించారు. ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య విజయ భారతి, స్కాలర్లు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్స్ కు ఎంపిక



వేంపల్లె మేజర్‌న్యూస్ : ఈనెల 19 నుంచి 23 వరకు మద్రాసు హిందుస్థాన్ యూనివర్సిటీలో జరిగే కళై కుడమ్ -2025 సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్స్‌కు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఏఐయూ 39వ ఇంటర్ యూనివర్సిటీ యూత్ ఫెస్టివల్ కల్చరల్ పోటీల్లో ఆర్కేవ్యాలీ విద్యార్థులు కూచిపూడి, జానపద బృంద నృత్యం, వాద్యం, బృందగానం, కొరియోగ్రాఫీ, వెస్ట్రన్ ఇన్ స్ట్రుమెంట్ సోలో, డిబేట్ పోటీల్లో 32 మంది విద్యార్థులు కావడం పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అధిపతి మోహిద్దీన్ ఖాన్ పాల్గొన్నారు.

## శందాసాని ఫౌండేషన్ సహకారంతో కంటి అద్దాల పంపిణీ





కమలాపురం మేజర్‌న్యూస్ : నగర్ పంచాయతీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గత నెల 19వ తేదీన మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో 121 మంది లబ్ధిదారులకు శందాసాని ఫౌండేషన్ సహకారంతో ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ రామ సుబ్బారెడ్డి మరియు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ జూటూరు విజయ్ కుమార్ పాల్గొని లబ్ధిదారులకు చేతుల మీదుగా అద్దాలు అందజేశారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, "పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప సేవ. ముఖ్యంగా కంటి చూపు లేని వారికి లేదా దృష్టి సమస్యలతో బాధపడేవారికి అద్దాలు అందించడం వారి జీవితాల్లో వెలుగులు నింపే కార్యం. శందాసాని ఫౌండేషన్ ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలుస్తోంది" అని ప్రశంసించారు.అలాగే మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడుతూ, "సేవా భావనతో ముందుకొచ్చే సంస్థలు సమాజానికి ఎంతో అవసరం. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృత స్థాయిలో నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నాము" అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, దిలీప్ తదితరులు, 121 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన శందాసాని ఫౌండేషన్‌కు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎగువ రామాపురం పంచాయతీని కనుమరుగు చేయడం సమంజసమా?

### బిజెపి మండల మాజీ ఉపాధ్యక్షుడు ఓసూరి చిన్న కాశయ్య

కలసపాడు: మేజర్‌న్యూస్: కలసపాడు బీజేపీ మండల మాజీ ఉపాధ్యక్షుడు ఎగువ రామాపురం గ్రామ మాజీ సర్పంచ్ అబ్రాహాము తమ్ముడు ఓసూరి చిన్న కాశయ్య పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ పంచాయతీని తొలగించి రెడ్డిపల్లె పంచాయతీ గా ఏర్పాటు చేయడం సమంజస మేనా,? అని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) కలస పాడు మండల మాజీ ఉపాధ్యక్షుడు ఓసూరి చిన్న కాశయ్య ఆరోపించారు.ప్రజా స్వామ్య దేశం లో ఉంటూ మనిషికి విలువలు ఇవ్వని స్తితికి,దిగజారడం సమంజసమా అని ఆయన ప్రశ్నించారు. కలసపాడు మండలంలో గ్రామీణ ప్రాంతాలలో రాజకీయ నాయకులు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ సామాజిక,ఆర్థిక అసమానతలను పోగొట్టేందుకు కృషి చేయాల్సింది పోయి గ్రామీణ ప్రాంతాలలో రాజకీయ నాయకులు కార్యకర్తలను రెచ్చ గొడుతున్నారని ఇలాంటి కుట్ర రాజకీయాల కోసం పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన గ్రామీణ ప్రాంత ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎగువ రామాపురం గ్రామ పంచాయతీ ప్రజలను విడగొట్టడం కోసం రాజకీయ నాయకులు కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వారి మాటలు పద్ధతులు ఉన్నాయని బీజేపీ నాయకులు ఓసూరి చిన్న కాశయ్య ఆరో పించారు.కలసపాడు మండల అధికారులు, ఎగువ రామాపురం సచివాలయం సిబ్బంది కొందరు రాజకీయ నాయకులు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తమ ఉనికిని కాపాడుకోవడం కోసం కుహనా రాజకీయలుచేస్తు ప్రజలను తప్పుడు దారిలోకి మళ్లించ దానికే రాజకీయ కుహనా రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఇప్పటికైనా మండలం లోని ప్రభుత్వ అధికారులు స్పందించి రామాపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ పంచాయతీ ని రెండుగా విడగొట్టి దళితులకు రాజకీయ రంగంలో ప్రాధాన్యత లేకుండా చేసేందుకు అగ్ర కుల నాయకులు చేస్తున్న కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.మానవతా విలువలను తెలుసుకొని వాటిని అమలు చేయడం మంచిదని ఆయన రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలసపాడు మండల తాసిల్దార్ మధురవాణి, ఎంపీడీవో మహబూబ్ బి, లకు వినతి పత్రాలు అందించి వెంటనే స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు,లేని పక్షంలో జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేందుకు సిద్ధపడు తామని రామాపురం గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు కార్యకర్తలు యువత మహిళలు కోరుతున్నామని చిన్న కాశయ్య తెలిపారు.



# వేముల మండలం నల్లచెరువుపల్లి లో టీడీపీకి బిగ్ షాక్

### టీడీపీని వీడి వైఎస్ఆర్సీపీలోకి పలు కుటుంబాలు

వేముల మేజర్‌న్యూస్ : వేముల మండలం లో అధికార టీడీపీ పార్టీ కి బిగ్ షాక్ తగిలింది.మండలం లోని నల్లచెరువుపల్లి కి చెందిన పలు కుటుంబాలు టీడీపీ నీ వీడి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వేముల మండలం కన్వీనర్ సాంబశివరెడ్డి,జడ్పీటీసీ కోగటం బయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పిసిబి సభ్యులు మరక శివకృష్ణారెడ్డి సమక్షంలో నల్లచెరువుపల్లి టీడీపీ కి రామిరెడ్డి మురళీ మోహన్ రెడ్డి,హరిజన వాడకు చెందిన అరిగల ఆటో శివ,అరిగల గంగులయ్యా, అట్లూరి గంగయ్య,కుటుంబాలు టీడీపీని వీడి మంగళవారం వైసిపి లో చేరాయి,వీరికి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఇచిన హామీలు అమలు చేయలేదు అని అందుకే వైకాపా లో చేరాము అని అన్నారు.దీనిలో వేముల మండలం లో టీడీపీ కి బిగ్ షాక్ తగిలింది.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ నరసింహా రెడ్డి,మాజీ సర్పంచ్ వజ్ర నారాయణ రెడ్డి, వజ్రా లక్ష్మి రెడ్డి,మాజీ సర్పంచ్ రాజారెడ్డి,ప్రసాద్ రెడ్డి,జనార్దన్ రెడ్డి,చిన్నిరెడ్డి,రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి గంగిరెడ్డి, సతీష్ రెడ్డి, రమణారెడ్డి వెంకటేష్ వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా సేకరించిన సంతకాలు జిల్లా కేంద్రానికి

### మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: నేడు మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సేకరించిన సంతకాలు జిల్లా కేంద్రానికి చేర్చనున్నామని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసే ఆలోచనను కూటమి ప్రభుత్వం విరమించుకోవాలని సూచించారు. ప్రైవేటీకరణ వలన విద్యలో నాణ్యత లోపిస్తుందని, విద్యార్థులపై ఫీజుల భారం పడుతుందని, సరైన వైద్య సేవలు కూడా అందించలేరని వివరించారు. ఇదంతా గమనించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ఉద్యమాన్ని చేపట్టారని స్పష్టం చేశారు మెడికల్ సీట్లకు కోట్ల రూపాయలు వెచ్చించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటి వరకు లక్షా 400 సంతకాలను పూర్తి చేయడం జరిగిందని, బుధవారం ఈ పుస్తకాలను ర్యాలీగా వెళ్లి జిల్లా పార్టీ కార్యాలయానికి అందజేస్తామన్నారు. వాటిని ఈ నెల 15వ తేదీన అమరావతికి తీసుకెళ్లి 16, 17 తేదీల్లో మాజీ ముఖ్యమంత్రి జగన్ ద్వారా గవర్నర్ కి అందజేయనున్నామని తెలిపారు. కాగా ప్రభుత్వం నడిపే సంస్థలను ప్రైవేటీకరణ చేయడంతో దేశీయ విమానాల దుస్థితే రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలకు ఏర్పడుతుందని తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విరమించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో దేశీ విమానయానం ఇండిగో సంస్థకు అనుమతులు ఇవ్వడంతోనే ప్రజలకు ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. ఇంతటి ఘోర తప్పిదానికి కారణమైన విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తన పదవికి రాజీనామా చేయాలన్నారు. ప్రస్తుత సంఘటనతో దేశానికి సంబంధించి మర్యాద, పరువు ప్రపంచ వ్యాప్తంగా పోయాయన్నారు. కేవలం ఇండిగో సంస్థకు 60 నుంచి 70 శాతం విమానాలను అప్పగించడం, మిగతా 30 నుంచి 40 శాతం మాత్రమే ఇతర సంస్థలకు అప్పగించడం వల్ల ఈ సంఘటన జరిగిందన్నారు. ప్రభుత్వమే విమానాలను నడిపితే ఏ సమస్య లేదని, ప్రభుత్వం నడపకుండా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం, అది కూడా ఒకే సంస్థకు ఎక్కువ శాతం



అప్పగించడం వల్ల ఈ పరిస్థితి దాపురించిందన్నారు. గత పది రోజులుగా హైదరాబాద్ నుంచి ఢిల్లీ, ముంబై లాంటి ప్రాంతాలకు వెళ్లడానికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎయిర్పోర్టులు రైల్వే స్టేషన్లు, బస్టాండ్ ల మాదిరి మారిపోయాయని విమర్శించారు. ఇండిగో సంస్థ ఇంకా 2వేల మంది పైలెట్లను అదనంగా నియమించాల్సి ఉండగా కేవలం 900 మందితో నడుపుతూ కాలం నెట్టుకొస్తోందన్నారు. ఈ కారణంగానే ప్రయాణికుల ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సిబ్బందిని పెంచాలని ఆదేశించినా ఇండిగో ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో కూడా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్పరం చేస్తే భవిష్యత్తులో పరిస్థితి ఇండిగో సంస్థలాగే ఉంటుందని రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ఇది ఇలా ఉండగా జాతీయ మీడియా విమానయాన శాఖకు సంబంధించిన అంశంపై అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ పరిశీలిస్తున్నారని చెప్పడాన్ని రాచమల్లు ఎద్దేవా చేశారు. పూర్వం లాల్ బహదూర్ శాస్త్రి లాంటివారిని స్ఫూర్తిగా తీసుకుని విమానయాన శాఖలో జరిగిన నష్టానికి మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ సర్పంచ్ కె.దేవీప్రసాదరెడ్డి, మాజీ కౌన్సిలర్ పిట్టా భద్రమ్మ, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు మార్తల ఓబులరెడ్డి, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జలకళావతి, మాజీ వార్డుమెంబర్ గోకు మేరి పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి




**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం మరియు విభరాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి .గంగవరం మరియు విబరాపురం రైతులకు వరి జొన్న వేరుశనగ మినుము మరియు పెసలు పంటలపై సస్యరక్షణ, ఎరువు యాజమాన్యం గురించి అవగాహన కల్పించినారు.క్షేత్రస్థాయిలో జొన్న,వరి నారు మరియు పెసర పంటలను పరిశీలించినారు. వరి నారుమడి మరియు ప్రధాన పొలంలో పోషక లోపాల నివారణకు పశువుల పేడ మూత్రం మరియు ఇంగువ ద్రావణం తయారు చేసి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఎకరానికి 20 చొప్పున జిగురు అట్టలు అమర్చినట్లయితే రసం పీల్చే పురుగుల ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతి రైతు దృష్టి సారించాలని నేల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని. పంట నాటిన మొదటి దశలో వేప కషాయం కానీ వేప నూనె పిచికారి చేయడం వలన పంటను ఆశించే పురుగులను గుడ్డు దశ నుంచి నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు సందీప్ మరియు రైతులు పాల్గొన్నారు.

## బివిఎస్ థియేటర్, పాత బస్టాండ్, అన్వర్ థియేటర్ వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలి : ఎంపిజే



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** బివిఎస్ థియేటర్, పాత బస్టాండ్, అన్వర్ థియేటర్ వద్ద ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు కోరారు. మంగళవారం వారు ఈ విషయమై ట్రాఫిక్ ఎస్సై భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని, ముఖ్యంగా బివిఎస్ థియేటర్, పాత బస్టాండ్, అన్వర్ థియేటర్ ప్రాంతాల్లో వాహనాల రద్దీ తీవ్ర ఇబ్బందులకు దారితీస్తోందని తెలిపారు. స్థానిక బివిఎస్ థియేటర్ దగ్గర భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహన దారులు ఆగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. బస్సులు ఒకేసారి స్టాండ్ వద్ద నిలిపివేయడం, బస్సుల పక్కనే ఆటోలను అడ్డం పెట్టడం కారణంగా పూర్తి రహదారి నిర్బంధమై ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కూడలిలో సిగ్నల్ లేకపోవడం మదూరు రోడ్, కొర్రపాడు రోడ్, బస్టాండ్ వైపు వెళ్తున్న వాహనదారులను పూర్తిగా గందరగోళానికి గురి చేస్తోందని తెలిపారు. అన్వర్ థియేటర్ వద్ద కూడా ఎప్పుడూ ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉండడం ప్రజలలో ఆందోళనకు కారణమవుతోందన్నారు. ఈ సమస్యపై వెంటనే ట్రాఫిక్ పోలీసులు స్పందించాలని కోరారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలను వెంటనే పరిష్కరించి మూడు కీలక సెంటర్లలో ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిజే పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ భాష, నాయకులు ఎస్పీ ముక్తియార్, ఫరాన్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డమాను గురుస్వామికి డాక్టరేట్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** బద్వేల్ తాలూకా శ్రీ అవధూత కాశినాయన మండలం పరిధిలోని చిన్నాయపల్లి గ్రామానికి చెందిన వడ్డమాను గురుస్వామికి విజ్ఞాన్ యూనివర్సిటీ డాక్టర్ రెడ్ ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు. గురుస్వామి ప్రస్తుతం హైదరాబాదులోని ఫార్మ కంపెనీలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు . ఆయన డిజైన్ సింథసిస్ అండ్ స్ట్రక్చరల్ యుసిడేషన్ ఆఫ్ నావెల్ ఇంప్యూరిటీస్ ఇన్ సెలెక్టెడ్ యాక్టివ్ ఫార్మాసిటికల్ ఇంగ్రిడియంట్స్ ఆఫ్ బ్యారి సిటీ నిబ్ వెనటో క్లాక్స్ అండ్ ఎర్లోటి నిబ్ అనే అంశంపై రూపొందించిన జర్నల్స్ అంతర్జాతీయ స్థాయిలో ప్రచురితం కావడంతో ఆయన పరిశోధనలు గుర్తించిన విశ్వవిద్యాలయం వారు ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు తెలిపారు.

# ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్న కూటమి ప్రభుత్వం - పానుగంటి చైతన్యను అరెస్టు చేయడం దుర్మార్గం

### వైసిపి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా వారి భవిష్యత్తును కూటమి ప్రభుత్వం అంధకారంలోకి నెడుతున్నదని బద్వేల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలోని లక్షలాది పేద విద్యార్థులు కాలేజీ ఫీజులు చెల్లించలేక, సర్టిఫికెట్లు అందక, తరగతులకు హాజరుకాలేక తీవ్ర మనస్థాపం చెందుతున్నను కూటమి ప్రభుత్వం పేదల కష్టాలను ఏమాత్రం పట్టించుకోక పోవడం చాలా దుర్మార్గమని, విద్యార్థి సమాజాన్ని పూర్తిగా నిరుత్సాహపరిచే విధంగా వ్యవహరిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదిన్నర కాలంలో రూ.2.66 లక్షల కోట్లు అప్పులు చేసుకున్న ప్రభుత్వం, విద్యార్థుల విద్య కోసం అత్యవసరంగా అవసరమైన రూ.7 వేల కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు.విద్యార్థుల కోసం, వారి కుటుంబాల కోసం, వారి చదువుల కోసం పోరాడుతున్న వైయస్సార్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు పానుగంటి చైతన్యను అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టడం కూటమి ప్రభుత్వ దుర్బుద్ధికి మరో నిదర్శనమని దేవసాని ఆదిత్య రెడ్డి పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలనే డిమాండ్ ప్రజాస్వామ్యంలో సహజ హక్కు అని, విద్యార్థుల తరఫున ప్రశ్నించినందుకు ఒక విద్యార్థి నేతను జైలుకు పంపడం ఈ ప్రభుత్వంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పూర్తిగా కనుమరుగైందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారిని వెంటనే టార్గెట్ చేసి, కేసులు పెట్టి, అర్ధరాత్రి అరెస్టులు చేసి జైలుకు పంపడం చంద్రబాబు నాయుడు నడుపుతున్న రెడ్ బుక్ రాజ్యాంగం యొక్క స్పష్టమైన రూపమని అన్నారు.చదువు కోసం తంటాలు పడుతున్న పేద విద్యార్థులు, సర్టిఫికెట్లు ఇవ్వకుండా కళాశాలలు వేధిస్తున్న సందర్భాలలో ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దారుణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన చెందుతున్నా ప్రభుత్వం మాత్రం విద్యార్థుల గళాన్ని అణచివేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి అవమానం అని చెప్పారు. శాంతియుతంగా నిరసన తెలిపిన వైయస్సార్‌సీపీ విద్యార్థి నాయకులను గూండాల్లా చూసి అరెస్టు చేసి జైలుకు పంపించడం ఈ కూటమి ప్రభుత్వ మనస్తత్వం స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు. వైయస్ జగన్ మీద లేదా ఆ పార్టీపై ఉన్న కోపాన్ని, రాజకీయ అసహనాన్ని విద్యార్థులపై చూపటం అమానుషమని తీవ్రంగా ఖండించారు. అక్రమంగా అరెస్టు చేసిన పాను గంటి చైతన్యను వెంటనే నిరపరాధిగా విడుదల చేయాలని, రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి న్యాయం జరగాలంటే వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆదిత్య రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల గొంతు వినిపించకుండా చేయాలనే ప్రభుత్వ కుట్ర ఎప్పటికీ సఫలం కాదని, విద్యార్థుల హక్కుల కోసం వైయస్సార్‌సీపీ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## త్యాగానికి మారుపేరు సోనియాగాంధీ

### ఘనంగా పుట్టిన రోజు వేడుకలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ త్యాగానికి, పెద్దరికానికి, హుందాతనానికీ ప్రతిరూపం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. సోనియాగాంధీ 79వ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద కాంగ్రెస్ పార్టీకి సోనియాగాంధీ 19 ఏళ్ల పాటు అధ్యక్షత వహించడం గర్వకారణమన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం, విద్యా హక్కు, సమాచార హక్కు, ఆహార భద్రత చట్టాలు సోనియాగాంధీ మానస పథకాలని అన్నారు. ఆమె కృషితో ఐక్యరాజ్య సమితి మహాత్మాగాంధీ జయంతిని అంతర్జాతీయ అహింస దినంగా ప్రకటించిందన్నారు. ప్రధాని పదవిని అధిష్టించే అవకాశం వచ్చినా తీసుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతిమణి అలివేలమ్మ, నాయకులు రామకృష్ణ, శ్రీనాథ్, సతీష్, మనీ, విజయ్, అమర్, వెంకటేశు, నాగరాజు, వేమయ్య, బద్రీ, వినయ్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా గ్రామ కమిటీల ఎన్నిక



**తొండూరు, మేజర్‌న్యూస్:** వైకాపా మండల అధ్యక్షుడు భూమిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని మల్లెల, సంతకోవ్వరు, బోడివారిపల్లె భూచుపల్లె గ్రామంలో వైకాపా గ్రామ కమిటీ సమావేశం నిర్వహించార్ను ఆయా గ్రామాల్లో కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షురాలు భూమిరెడ్డి జయప్రద మండల పరిశీలకుడు బండి రామముని రెడ్డి కొప్పల బంగారు మునెయ్య జింకా అశ్వని కుమార్ సర్పంచ్ మార్తల గురుమోహన్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కొప్పల శివశంకర్ రెడ్డి మదూరు ఎంపీటీసీ శంకర్ తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇళ్ల స్థలాల పరిశీలన



కాశినాయన, మేజర్‌న్యూస్: కాశినాయన మండలంలోని గొంటు వారిపల్లి, బాలాయపల్లి, గ్రామాలలో ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం మరియు ఎన్టీఆర్ పథకం కింద ఇళ్ల స్థలాలను మండల వర్కింగ్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య ,మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఈశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇల్లు ఇవ్వాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఇందులో ఒక్కో పక్కా గృహానికి రెండున్నర లక్ష రూపాయలు కేంద్ర ప్రభుత్వము నుండి వస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీకు ఏదైనా సందేహం ఉంటే సచివాలయంలో తీర్చుకోవాలన్నారు.

## ప్రజల భద్రతకు విజిబుల్ పోలీసింగ్




కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప నగరం చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు చిన్న చౌక్ సిఐ ఓబులేష్ పర్యవేక్షణలో ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని వై జంక్షన్ వద్ద మంగళవారం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. .ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టారు. అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని ప్రజలకు సూచిస్తున్నారు. రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని ఎస్సై తెలిపారు.విజిబుల్ పోలీసింగ్ ద్వారా పోలీసులు ప్రజల మధ్య ఉంటూ వారికి రక్షణ కల్పిస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే చిన్న చౌక్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి కోరారు.

## నూతన ఎస్సైని కలిసిన తెదేపా నాయకులు



బి కోడూరు మేజర్‌న్యూస్.. బి కోడూరుకు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణరెడ్డిని మండల తెదేపా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు తెదేపా రైతు నాయకుడు రమణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మేక వారి పల్లి నీటి సంఘం అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి సీనియర్ నాయకులు గోడి రమణారెడ్డి మాజీ సర్పంచ్ శేషారెడ్డి దుగ్గి రెడ్డి రాఘవరెడ్డి తిరుపతి రెడ్డి తదితరులు శాలువాలతో సత్కరించారు శాంతిభద్రతలు కాపాడే విషయంలో తమ వంతు సహకారం అందిస్తామని నేతలు పేర్కొన్నారు.

## కలసపాడు ఎస్సైను సన్మానించిన బుస్కె శ్రావణ్ కుమార్ రెడ్డి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** బదిలీలో భాగంగా కలసపాడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సుభాన్ ను మంగళవారం కలసపాడు మండల టిడిపి కలసపాడు గ్రామ కమిటీ చైర్మన్ బుస్కె శ్రావణ్ కుమార్ రెడ్డి అప్పర్ సాగిలేరు ప్రాజెక్టు చైర్మన్ పట్టాభి రెడ్డి మండల టిడిపి కోశాధికారి బిజీ వేముల రోషి రెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలసపాడు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎస్సై ను కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్ సతీమణి భారతి పుట్టిన రోజు వేడుకలు



వేముల మేజర్‌న్యూస్: వేముల మండలం లో వైఎస్ఆర్సిపి కన్వీనర్ నాగేల్ల సాంబశివారెడ్డి, జెడ్పిటిసి కోగటం బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతమ్మ పుట్టినరోజు వేడుకలులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నల్లచెరువు పల్లి, కొండ్రెడ్డిపల్లి నారేపల్లి గ్రామ కమిటీల సమక్షంలో మోపురి భైరవేశ్వర స్వామి ఆలయం ప్రాంగణం వద్ద కాశీనాయన గుడి లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతమ్మ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అని,భారతమ్మ ఎందరో పేద విద్యార్థులకు అండగా ఉంటూ ఉచిత విద్యను అందిస్తున్నారు అని అన్నారు.అనంతరం కేకు కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ నరసింహా రెడ్డి,మాజీ సర్పంచ్లు వర్రా నారాయణ రెడ్డి, రాజారెడ్డి,వర్ర లక్ష్మిరెడ్డి,అంకిరెడ్డి,తిమ్మా రెడ్డి, వర్రా రవీంద్రా రెడ్డి , ప్రవీణ్ కుమార్ రెడ్డి,సతీష్ రెడ్డి,గంగిరెడ్డి,రమణారెడ్డి,రవి కుమార్ రెడ్డి, శీను వాసుల రెడ్డి,నారెపల్లి శివానంద రెడ్డి ,రాజారెడ్డి,కొత్తపు బాల గంగిరెడ్డి,సుధ వెంకటరెడ్డి,ఓ.బాల నాగిరెడ్డి, కె.మోహన్ ఈశ్వర్ రెడ్డి సుదా శ్రీనివాసుల రెడ్డి, ఓబుల్ రెడ్డి,రాచకుంట రామ చంద్ర ,ఓ.సురేంద్ర రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, వెంకటేష్,అంకాలయ్య,రాంపుల్లయ్య,అంజి,ఆటో శివ, వైసిపి గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హక్కుల దన్నుతోనే ఆత్మగౌరవం

### నేడు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మానవ హక్కుల రక్షణకు 1948 డిసెంబరు 10న ఐక్యరాజ్యసమితి సర్వజన మానవ హక్కుల ప్రకటనను ఆమోదించింది. ఈ సందర్భంగా డిసెంబర్ 10న 'అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం' జరుపుకుంటున్నారు. ఈ ఏడాది "మన హక్కులు, మన భవిష్యత్తు" అనే నినాదంతో ఈ రోజును జరుపుకుంటున్నారు. మనిషి మనిషిగా జీవించడానికి హక్కులు అత్యవసరం. కానీ అనేక సందర్భాల్లో అవి ఉల్లంఘనలకు గురవుతున్నాయి. భారతదేశంలో అనాదిగా పాతుకుపోయిన కుల వ్యవస్థ, అస్పృశ్యత, అంటరానితనం వల్ల బడుగు బలహీన వర్గాలు వివక్షకు గురైనాయి. కులం ఆధారంగా మనుషులపై వివక్ష చూపడం భారతదేశంలో శతాబ్దాలుగా కొనసాగింది. ఇప్పటికీ జైల్లో కూడా కుల వివక్షత కొనసాగుతుంది. ఈ విషయాన్ని ఇటీవల సుప్రీం కోర్టు తప్పుపట్టింది. షెడ్యూల్డ్ కులాల ఖైదీల చేతనే మరుగుదొడ్లు కడిగించడం, ట్యాంకులు శుభ్రం చేయించడం వంటి పనులు చేయించడంపై ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అగ్ర కులాల ఖైదీలకు సులభమైన వంట పనులు అప్పగించడం ముమ్మాటికీ వివక్షే అవుతుందని పేర్కొన్నది. అలాగే అనేక సంఘటనల్లో అమాయకులైన దళిత, గిరిజనులనే నేరస్థులుగా చూపిస్తున్నారు. దీన్ని బట్టి భారతదేశంలో కులం పేరుతో మానవ హక్కుల ఉల్లఘనలు ఏ మేరకు జరుగుతున్నాయో అర్థమవుతుంది. స్త్రీలు, బాలికలు, వృద్ధులపై హింస పెరుగుతున్నదని నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో పేర్కొనడం ఆందోళనకరం. భారత్‌లో మానవ హక్కుల కమిషన్ మరింత సమర్థవంతంగా పని చేయాలి. కాలం చెల్లిన చీకటి చట్టాలు, సెక్షన్ల వలన ప్రజల వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛకు తీవ్ర విఘాతం కలుతుంది. కాలం చెల్లిన చీకటి చట్టాలు, సెక్షన్ల వలన ప్రజల వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛకు తీవ్ర విఘాతం కలుతుంది. కావున, వీటిని పునఃసమీక్షించి రద్దు చేయాలి. ప్రభుత్వాలు ప్రజాస్వామ్యిక వాతావరణాన్ని ప్రోత్సహించాలి. అప్పుడే హక్కులు కాపాడబడి, ప్రజలు ఆత్మగౌరవంతో జీవించగలరు.

**ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం**

అసమానతలు తగ్గించి, సకల మానవ హక్కులతో, సమానత్వంతో జనజీవన స్రవంతిలో మమేకమై




జీవించడమే మానవ హక్కుల దినోత్సవ ప్రధాన ఉద్దేశం. భారత దేశంలో1994 నుంచి మానవ హక్కుల పరిరక్షణ చట్టం అమల్లో ఉంది. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులను కాపాడగలిగితే అదే నిజమైన మానవ హక్కుల పరిరక్షణగా భావించవచ్చు. మానవ హక్కులతో కూడిన ఆర్థిక వ్యవస్థ పేదరిక నిర్మూలనకు నిజమైన మార్గం. సమాజంలో ఉండే ప్రతీ ఒక్కరు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో జీవించినప్పుడే మానవ జీవితాలకు సార్థకతగా చెప్పవచ్చు.

## ఉలవ పంటపై రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు




**కాశినాయన మేజర్‌న్యూస్ :** మండలంలోని రైతులు ప్రస్తుతం రబి సీజన్లో వేసిన ఉలవ, మొక్కజొన్న లాంటి పంటలపై రైతులకు తగిన సలహాలు ,సూచనలు, ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు పిలుస్తుంది, కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గొంటువారి పల్లి, బాలాయపల్లి గ్రామాలలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ అధికారి, చంద్రహాసన్ రెడ్డి మాట్లాడుతూ ,రైతులు ఏ పంట కైనా సరియైన విత్తన మోతాదును పాటించాలి. అలాగే ఎరువులు కూ డా అనుకూలమైన సమయంలో తగినంత మాత్రమే వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవి, సచివాలయ క్షేత్ర వ్యవసాయ సహాయకురాలు ముని కుమారి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పుష్పగిరిలో శత రుద్రాభిషేకం

### వైద్యనాథ స్వామికి మహన్యాస పూజలు



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దక్షిణ కాశీగా ప్రఖ్యాతిగాంచిన పంచనదీ క్షేత్రం పుష్పగిరి శ్రీ వైద్యనాథ స్వామి ఆలయంలో మంగళవారం మహన్యాస శత రుద్రాభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు, ఆలయ అర్చకుడు రాజేష్ శర్మ తెలిపిన వివరాల ప్రకారం, లోకక్షేమం కోసం స్వామివారికి పేద వర్ణ వస్త్రంతో పంచదశ అలంకారం ప్రత్యేకంగా జరిపామన్నారు, ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు, పూజా కార్యక్రమాలు భక్తి, శ్రద్ధల మధ్య వైభవంగా ముగిశాయి..

## ఘనంగా ఆర్సీపి 10 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కడప టౌన్, మేజర్‌న్యూస్: ఆర్ సి పి గత పది సంవత్సరాల నుంచి రాయలసీమ అభివృద్ధి కోసం అలుపెరగని పోరాటాలు చేసిందని, రాయలసీమలో ఉన్న సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించటానికి, ప్రధానమంత్రిని, కేంద్ర హెూంశాఖ మంత్రిని, రాష్ట్రపతిని, ఇతర కేంద్ర మంత్రులను, ముఖ్యమంత్రులను, కలసి రాయలసీమ సమస్యలను తెలియచెప్పిందని, వాటిపై సుదీర్ఘమైన పోరాటాలను అర్ సి పి నిర్వహించిందని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి గుర్తు చేశారు. మంగళవారం ఆర్ సి పి 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, నగరంలోని 8 ప్రాంతాలలో జెండాలు ఆవిష్కరణ జరిగిందన్నారు. రాష్ట్ర కార్యాలయం నందు కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ సి పి ఈ పది సంవత్సరాల పోరాట ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లను అధిక మించి ఉద్యమాలకు చెరగని ముద్రను వేసిందని, ప్రభుత్వ సంపదను వందల కోట్ల రూపాయల ఆస్తిని కాపాడిన వాటిలో ఆర్సిపి ముందువరుసలో ఉందని, ప్రజా సమస్యలపై, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యలపై నిరంతరం పోరాటాలను నిర్వహించి సాధించిందని, ఆయన తెలిపారు. అతి కొద్ది మందితో రాయలసీమకే పరిమితమైన చిన్న పార్టీ, రాయలసీమ అభివృద్ధి ఉద్యమాలకు, సదస్సులు సమావేశాల విజయవంతానికి మూలరాయిగా మారిందని, ఆర్సిపి లేకుండా కార్యక్రమాలను విజయవంతం చేయలేమన్న స్థాయికి ఆర్ సి పి ఎదిగిందని, ఈ పోరాటంలో ఆర్ సి పి శ్రేణులు ఎంతో పటిష్టంగా పనిచేయడమే ఇందుకు సాధ్యమన్నారు. ఆర్ సి పి పదవ ఆవిర్భావం తర్వాత మొదటి కార్యక్రమం పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఈనెల 16వ తేదీన చలో కార్పొరేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి వేలాదిగా అర్హులైన పేదలందరూ నమోదు చేసిన దరఖాస్తులను తీసుకొని రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్టియు రాష్ట్ర కార్యదర్శి సిద్దిరామయ్య, ఆర్సిపి నగర కార్యదర్శి మగ్బుల్ భాష, నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, తస్లీమ్, లక్ష్మీదేవి, చాపల సుబ్బరాయుడు, బాల చెన్నయ్య, వెంకటేష్, గంగన్న కాసిం, కరీమున్, చాంద్ బేగం, ప్రతాప్ రెడ్డి, మునిరెడ్డి, శంకరయ్య, రవి పాల్గొన్నారు.

## అత్యుత్తమ ప్రతిభకు అభినందనల వెల్లువ

కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో విజయం సాధించిన వారికి నగదు బహుమతులు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విద్యార్థిని విద్యార్థులకు, పోలీస్ సిబ్బంది మొత్తం 18 మందికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎ.ఆర్ అడిషనల్ ఎస్పీ బి. రమణయ్య , పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్, ఆర్.ఐ శివరాముడు, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, విద్యార్థిని, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కూటమి సర్కార్ విద్యార్థులను మోసగించింది ..!

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బండి అనిల్ కుమార్



**గోపవరం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం 2026 మార్చి 16 నుంచి 10వ తరగతి పరీక్షలు షెడ్యులు విడుదల చేసిన విషయం అందరికి తెలిసినదే బిసి సంక్షేమ శాఖ ఈ ఏడాది నవంబర్ ఒకటిన రాష్ట్రంలోని 26 జిల్లాల పరిధిలోని బిసి హాస్టల్ విద్యార్థులకు వందరోజుల ప్రణాళిక రూపొందించింది. దీనిని అమలులో భాగంలో హాస్టల్ విద్యార్థులకు 3 గ్రేడ్ లుగా విభజించింది. అందులో వై ఎస్ ఆర్ కడపలో 364 మిగతావి ఏ, బి, సి,. గ్రేడ్ల కింద విభజించింది అయితే హాస్టల్ లకు నెలవారీగా కీలక ప్రశ్నలు జవాబులతో కూడిన స్టడీ మెటీరియల్ ప్రభుత్వం నిలిపివేయడం. విద్యార్థులకు ఆందోళన నెలకొనింది. గతేదాది బిసి హాస్టల్ లోని 7వ తరగతి విద్యార్థులకు మనబడి అని 10వ తరగతి విద్యార్థులకు పాఠశాల పేరుతో మెటీరియల్ ను మంజూరు చేసింది , గత విద్య సంవత్సరంలో ని బిసి హాస్టల్స్ 77.22% ఉత్తీర్ణత శాతం విజయం సాధించింది, కడప జిల్లాలో ఈ శాతం 82.85పైగా వుంది మరి ఈ ఏడాది ఇంకా మెటీరియల్ సరఫరా కాకపోవడంతో ఫలితాలు పై గణనీయంగా పడే ప్రమాదం ఉందని అన్నారు విద్యార్థుల్లో తల్లి తండ్రులల్లో ఆందోళన ఉందని సి కేటగిరిలల్లో మరింత ఆందోళన ప్రభావం ఎక్కువగా ఈ ప్రభావం ఉందని వారన్నారు వెంటనే ప్రభుత్వం విద్యార్థులపై. నిర్లక్ష్యం వీడి. మెటీరియల్ ను త్వరగా పంపాలని లేని పక్షంలో బిసి హాస్టల్ విద్యార్థులతో ఆందోళన లు నిర్వహిస్తామని హెచ్చరిక చేసారు.

## ఆరోగ్యరమైన జీవనం యోగాతోనే సాధ్యం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం విభాగం - 1 కో ఆర్డినేటర్ కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక కమ్మవారి పల్లెలో పాఠశాలలోని యన్ యస్ యస్ స్పెషల్ క్యాంపు చివరి రోజులో భాగంగా యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యోగా గురువు చందులూరి బ్రహ్మయ్య హాజరై విద్యార్థులకు యోగాసనాల వలన కలిగే ప్రయోజనాలకు విద్యార్థులకు వివరించి, సూర్య నమస్కారం, ప్రాణాయమ వంటి యోగాసనాలను విద్యార్థులతో చేయించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ యన్ యన్ యస్ స్పెషల్ క్యాంపులో ఏడు రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను సామాజిక భాగస్వాములు చేసిన జాతీయ సేవా పథకం విభాగం - 1 ప్రోగ్రాం ఆఫీసర్ కళ్యాణ్ కుమార్ను మరియు వారికి సహకరించి అధ్యాపక సిబ్బందిని అభినందించారు. కార్యక్రమ అనంతరం కమ్మవారి పల్లె పాఠశాల హెడ్ మాస్టర్ ఈరీ విజయ రావును, యోగా గురు బ్రహ్మయ్యను శాలువాతో సన్మానించారు.. ఈ ముగింపు సమావేశంలో యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లిఖార్జున, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, డాక్టర్ సులోచన, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది మరియు యన్ యస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నైపుణ్యాలు మెరుగు పరిచేందుకు అడుగులు వేయాలి




**వేంపల్లె మేజర్‌న్యూస్:** విద్యార్థులు నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు అడుగులు వేయాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. మంగళవారం హ్యాక్ థా ప్రాబ్లమ్ హ్యాకథాన్ అనే అంశాన్ని సిఎస్సి డిపార్టుమెంట్ విభాగధిపతి డా. రత్నకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన ప్రదర్శనలో విద్యార్థులు కోడింగ్ స్కిల్స్, ఛాలెంజ్ ని సాల్వ్ చేశారు. దాదాపు 70 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ నైపుణ్యాలను పెంచుకుంటూ తమ ప్రతిభను చూపారు. గెలిచిన విద్యార్థులకు గూగుల్ జెమిని, మెజర్ లీగ్ హ్యాకింగ్ తరుపున బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ డా. రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, డా. కొండా రెడ్డి, రత్నకుమారి, సత్యనంద రామ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక వెలుగు కార్యాలయంలో "విజన్-1" శిక్షణ కార్యక్రమం




**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి బుస. కల్పన ఆధ్వర్యంలో మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులకు "విజన్-1" పై శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, సంఘాలు మరియు గ్రామ సంఘాలు నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధనకు క్రమబద్ధంగా పనిచేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని సభ్యులు తమ జీవనోపాధిని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా ప్రతి సంఘ సభ్యురాలు పిఎంఎఫ్ఎంఇ, పిఎంఇజిపి వంటి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యాపార రంగంలో ముందుకు రావాలని, మంచి వ్యవస్థాపకులుగా ఎదగాలని డా. రాజ్యలక్ష్మి ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఏపీఎం వెంకటరమణ రాజు, సీసీలు, వి.ఓ.ఎలు, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ముమ్మరంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాల నడుపుతూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సి.ఐ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ పలువురుపై కేసులు నమోదు చేసి జరిమానా విధించారు.

## చింతకుంటలో అవగాహన కార్యక్రమం




**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామంలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్టు ముద్దనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలను అందించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నట్లు తెలిపారు.

## కమిటీల ద్వారా కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎండకడదాం

## జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేద్దాం

**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక నల్లచెరువుపల్లి వద్ద ఉన్నటువంటి మోపురి భైరవేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్నటువంటి కాశీనాయన మఠం వద్ద నల్లచెరువుపల్లి, కొండ్రెడ్డి పల్లి గ్రామ పంచాయతీ లకు సంబంధించి మంగళవారం మధ్యాహ్నం వైకాపా సంస్థాగత నిర్మాణ కమిటీల ఏర్పాటు కు వైకాపా మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పిసిబి సభ్యులు మరక శివకృష్ణ రెడ్డి,వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి,మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి,యువ నాయకులు రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, వర్ర రవీంద్ర రెడ్డి ఆద్వర్యం లో కమిటీలను రచ్చబండ ద్వారా చేపట్టారు. ముందుగా గ్రామస్థులతో కలసి రచ్చబండ నిర్వహించి వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తో కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచే వైసిపి పార్టీని మరింత పటిష్టం గా సంస్థాగతంగా బలోపేతం చేయాలని పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామకమిటీల నియామక కార్యక్రమం జరుగుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన, పనిచేస్తున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో జగనన్న ఉన్నారని భవిష్యత్ లో కమిటీ సభ్యులకు అన్ని విధాలుగా ప్రాధాన్యత ఉంటుందని ప్రజలకు మేలు చేయడమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందన్నారు. కమిటీల ద్వారా కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎండకడదాం అని,జగన్ అన్న ను మళ్ళీ ముఖ్యమంత్రి నీ చేద్దాం అని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వచ్చేది మన ప్రభుత్వమేనని జగనన్న 2.0 ద్వారా ప్రతి కార్యకర్తకు న్యాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటారు అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి వైసిపి పార్టీని గెలిపించాలని కోరారు. ఎన్నికలలో



గెలిచి వైసీపీ సత్తా చాటాలన్నారు ప్రజలకు కార్యకర్తలకు ఏ ఇబ్బంది కలిగిన మీరు అర్ధరాత్రి ఫోన్ చేసినా సమస్యకు స్పందించి పరిస్కరిస్తాము అని అన్నారు. కమిటీల ద్వారా కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎండకడదాం అని,జగన్ అన్న ను మళ్ళీ ముఖ్యమంత్రి నీ చేద్దాం అన్నారు. రాబోయే రోజులు వైఎస్ఆర్సిపివే అని మన పార్టీ వచ్చాక కార్యకర్తలకు పెద్ద పీట వేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ వర్రా నారాయణ రెడ్డి, వర్ర లక్షిరెడ్డి, శిరిగిరెడ్డిఅంకిరెడ్డి,తిమ్మా రెడ్డి, వర్రా రవీంద్రా రెడ్డి , గంగిరెడ్డి,రమణారెడ్డి,శీను వాసుల రెడ్డి,నారెపల్లి శివానంద రెడ్డి ,రాజారెడ్డి,కొత్తపు బాల గంగిరెడ్డి,సుధ వెంకటరెడ్డి,ఓ.బాల నాగిరెడ్డి, కె.మోహన్ ఈశ్వర్ రెడ్డి సుదా శ్రీనివాసుల రెడ్డి, ఓబుల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాచకుంట రామ చంద్ర ,ఓ.సురేంద్ర రెడ్డి,కడప జిల్లా యువజన విభాగ కార్య వర్గ సభ్యులు చల్లా సునీల్ కుమార్, బీసీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఐటీ విభాగం సుభాష్ రెడ్డి,సోషల్ మీడియా సోహైల్,నాయకులు కార్యకర్తలు అభిమానులు కొత్తగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు ఉన్నారు.